జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

శుక్రవారం 19 జూన్ 2026 పేజీలు : 14





## దివ్యాంగ విద్యార్థులకు వరం భవిత కేంద్రం

# దిలావర్ పూర్ లో 'జనంతో మాట - పల్లెబాట

## పల్లె నిద్ర చేసి... సమస్యలు ఆలకించి..!

## ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

**దామరచర్ల, జూన్ 18,( ప్రజాజ్యోతి ):**

గ్రామాల్లో సమస్యలు క్షేత్రస్థాయిలో తెలుసుకుని పరిష్కరించేందుకు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) వినూత్నంగా చేపట్టిన ప్రగతి సింగిడి జనంతో మాట - పల్లెబాట కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని దిలావర్ పూర్ గ్రామంలో సర్పంచ్ బెజ్జం సాయి(సైదులు) తో కలిసి పర్యటించారు. బుధవారం రాత్రి గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే స్థానిక నాయకులు, ప్రజలతో సమావేశమై వారి సమస్యలు అవసరాలు అభివృద్ధిపై చర్చించారు. అనంతరం అక్కడే పల్లెనిద్ర చేశారు. గుర్తించిన సమస్యలను, ప్రజా అభ్యర్థనలను అత్యవసరంగా పరిష్కరించేందుకు ...మిగతా 2లో





## 42 కేజీలు ఎందుకు తూకం వేస్తున్నారు

**నిర్వాహకులను ప్రశ్నించిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ప్రమీల**

**ధాన్యం పూర్తిగా కొనుగోలు చేస్తాం రైతులకు హామీ**

**మోడల్ స్కూల్లో వంటల పరిశీలన**

**కేజీబీవీ పాఠశాల సందర్శన**

**సంస్థాన్ నారాయణపురం మండలంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ప్రమీల పర్యటన**

సంస్థాన్ నారాయణపురం, జూన్ 18, (ప్రజాజ్యోతి) : ధాన్యం కొనుగోలు లో 42 కేజీలు ఎందుకు తూకం వేస్తున్నారు అని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కేసి ప్రమీల నిర్వాహకులను ప్రశ్నించారు. 41 కేజీల 500 గ్రాముల తూకం వేయాలని, రైతులకు నష్టం జరుగుతుందని సూచించారు. అలాగే ధాన్యం కొనుగోలును మరింత ...మిగతా 2లో

## విద్యార్థులకు మంచి భోజనం అందించాలి

**జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు**

**ఆలేరు జూన్ 18 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో బాలికల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్ స్కూల్ విద్యార్థినీలకు అందిస్తున్న భోజనాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు గురువారం ఆకస్మిక తనిఖీ చేసి విద్యార్థులకు మంచి భోజనం అందించాలని కోరారు. మెరుగైన సదుపాయాలు అందించాలని ప్రిన్సిపాల్ కు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్, భాస్కర్ రావు కు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మేనేజర్ జగన్మోహన్, సీనియర్ అసిస్టెంట్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు



## సర్‌ను పకడ్బందీగా నిర్వహించాలి: అడిషనల్ కలెక్టర్ హరి సింగ్

**తుంగతుర్తి, జూన్ 18,(ప్రజా జ్యోతి):**

ఈనెల 25 నుండి జరగనున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సర్) ను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ హరి సింగ్ సూచించారు. గురువారం మండల కేంద్రంలో బీఎల్ఏలకు ట్రైనింగ్ కు సంబంధించిన మెటీరియల్స్ పంపిణీ చేసి అవగాహన కల్పించారు. ప్రతి ఒక్క బీఎల్ఏ ఇంటింటికి వెళ్లి ఓటు హక్కు కలిగిన వారి వివరాలను నమోదు చేయాలని దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ దయానందం, ఎన్యూమరేటర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



2

## పోలీసుల దాడిలో అక్రమ మద్యం పట్టివేత

చౌటుప్పల్, జూన్ 18: అక్రమ మద్యం విక్రయాలపై చౌటుప్పల్ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. నమ్మదగిన సమాచారం మేరకు చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ జి. మన్మథకుమార్ ఆదేశాల మేరకు ఎస్ఐ ఎస్. కృష్ణ మాస్ తన సిబ్బందితో కలిసి గురువారం దేవలమ్మ నాగారం గ్రామంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ఎస్‌కే హాజరత్ (48) నిర్వహిస్తున్న కిరాణా దుకాణంలో తనిఖీ చేయగా 9 ఆర్‌సీ బీర్ సీసాలు లభించాయి.

# దివ్యాంగ విద్యార్థులకు వరం భవిత కేంద్రం

**మోత్కూరు, జోన్ 18 (ప్రజా జ్యోతి):**

దివ్యాంగ విద్యార్థులకు భవిత కేంద్రం ఒక వరం అని జిల్లా సమ్మిళిత విద్యా సమన్వయకర్త పెసరు లింగారెడ్డి అన్నారు. బడి బాటలో భాగంగా గురువారం సమ్మిళిత విద్యా దినోత్సవం సందర్భంగా మోత్కూరు మండల కేంద్రంలో ఉన్న భవిత కేంద్రాన్ని ఆయన సందర్శించారు. దివ్యాంగ విద్యార్థుల ప్రత్యేక నమోదులో భాగంగా కాశగూడేనికి చెందిన షేక్ అర్షద్ అనే విద్యార్థిని స్థానిక మండల పరిషత్ పాఠశాలకు అనుసంధానంగా ఉన్న భవిత కేంద్రంలో చేర్పించారు. అదే కేంద్రంలో జరుగుతున్న ఫిజియోథెరపీ క్యాంపును పరిశీలించారు. అనంతరం భవిత కేంద్రంలో ఉన్న విద్యార్థులతో కూర్చొని సంజ్ఞలతో వారి బాగోగులను, విద్యా సామర్థ్యాలను పరిశీలించారు. ప్రతీ వారంలో జరిగే ఫిజియోథెరపీ క్యాంపును క్రమం తప్పకుండా ఉపయోగించుకోవాలని అక్కడ ఉన్న తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి టి.సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు కె.శ్రీలత, ఐ.ఈ.ఆర్.పీ షేక్ షబానా తదితరులు పాల్గొన్నారు.

# 42 కేజీలు ఎందుకు తూకం వేస్తున్నారు

**నిర్వాహకులను ప్రశ్నించిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ప్రమీల**

**ధాన్యం పూర్తిగా కొనుగోలు చేస్తాం రైతులకు హామీ**

**మోడల్ స్కూల్లో వంటల పరిశీలన**

**కేజీబీవీ పాఠశాల సందర్శన**

**సంస్థాన్ నారాయణపురం మండలంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ప్రమీల పర్యటన**

(మొదటి పేజీ తరువాయి)

వేగవంతంగా నిర్వహించాలని నిర్వాహకులకు మండల స్పెషల్ ఆఫీసర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కేసి ప్రమీల సూచించారు. గురువారం సంస్థాన్ నారాయణపురం మండలంలో ఆమె పర్యటించారు. తాసిల్దార్ కార్యాలయంలో "సర్" పై అధికారులతో సమీక్షించారు. ఈనెల 25 నుంచి ఇంటింటికి తిరిగి ఓటర్ లిస్ట ప్రకారం బి ఎల్ ఓ లు పరిశీలన చేస్తారని తెలిపారు. అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. బస్తా 42 కిలోలను తూకం వేయడాన్ని గమనించి ఎందుకు ఎక్కువ తూకం వేస్తున్నారని ప్రశ్నించారు. రైస్ మిల్లర్లు ఇబ్బందులు పెడుతున్నారని




దిగుమతి జరగడం లేదని నిర్వాహకులు వివరించారు. అలాగే తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు వేడుకున్నారు. అధైర్య పడవద్దని ధాన్యం మొత్తాన్ని కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మోడల్ స్కూల్ కేజీబీవీ పాఠశాలలను సందర్శించారు. ఇక్కడ వంటలను పరిశీలించి ఉపాధ్యాయులతో మాట్లాడా రు. విద్యార్థులు ఇంకా పూర్తిస్థాయిలో పాఠశాలకు రావడంలేదని మరో నాలుగు రోజులలో విద్యార్థులు వస్తారని ప్రిన్సిపాల్ లు దీపాజ్యోతి, శివరంజనీలు తెలిపారు. ఆమె వెంట డిటి మమత, ఆర్ ఐ జుబేర్, ఎంఈఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# దిలావర్ పూర్ లో 'జనంతో మాట - పల్లెబాట '

**పల్లె నిద్ర చేసి...**

**సమస్యలు ఆలకించి..!**

**ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్**

(మొదటి పేజీ తరువాయి)






సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గురువారం ఉదయం సంబంధిత శాఖ అధికారులతో కలిసి గ్రామంలో వీధివీధిలో పర్యటించి సమస్యలను స్వయంగా అడిగిల తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో నిర్మాణం పూర్తయిన 10 ఇందిరమ్మ ఇళ్ళను లబ్ధిదారులతో కలిసి ప్రారంభించే గృహప్రవేశం చేశారు. లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు శు భాకాంక్షలు తెలిపారు. తమ సొంతింటి కలను నెరవేర్చిన ప్రజా ప్రభుత్వానికి ఎమ్మెల్యే బిఎల్ఆర్ కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం స్థానిక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల???? బలోపేతానికి ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు సహకరించాలన్నారు. ప్రజల వద్దకే పాలను తీసుకెళ్లడం, గ్రామాల సమగ్ర అభివృద్ధి, ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే జనంతో మాట పల్లెబాట కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి పల్లెకు తిరిగి క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్, పి.రామలింగయ్య యాదవ్, పలు గ్రామాల సర్పంచులు పోకల వెంకటేశ్వర్లు, రమణ నాయక్, ధనావత్ సిద్దు, శంకర్ నాయక్,మంగ్తా నాయక్, మాజీ ప్రజా ప్రతినిధులు చల్లా అంజిరెడ్డి, సైదులు గౌడ్, రవితేజ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల దాడిలో అక్రమ మద్యం పట్టివేత

**- 9 బీర్ సీసాలు స్వాధీనం.. ఇద్దరి పై కేసు**

**చౌటుప్పల్, జూన్ 18:**



అక్రమ మద్యం విక్రయాలపై చౌటుప్పల్ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. నమ్మదగిన సమాచారం మేరకు చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ జి. మన్మథకుమార్ ఆదేశాల మేరకు ఎస్ఐ ఎస్. కృష్ణ మాస్ తన సిబ్బందితో కలిసి గురువారం దేవలమ్మ నాగారం గ్రామంలో తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ఎస్కే హాజరత్ (48) నిర్వహిస్తున్న కిరాణా దుకాణంలో తనిఖీ చేయగా 9 ఆర్సీ బీర్ సీసాలు లభించాయి. విచారణలో వాటిని సమీప వైన్‌షాప్‌లో కొనుగోలు చేసి కిరాణా దుకాణం ద్వారా విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. హాజరత్ భార్య సైదాబీ దుకాణంలో మద్యం విక్రయిస్తూ పట్టుబడినట్లు తెలిపారు.స్వాధీనం చేసుకున్న బీర్ సీసాలను పోలీసులు సీజ్ చేసి, నిందితులపై ఎక్సైజ్, సంబంధిత చట్టాల కింద కేసు నమోదు చేశారు. అక్రమంగా మద్యం విక్రయించే వారిపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఇన్‌స్పెక్టర్ మన్మథకుమార్ హెచ్చరించారు. ప్రస్తుతం కేసు దర్యాప్తులో ఉంది.

# వి వో ఏ లకు కాంగ్రెస్ ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలు అమలు చేయాలి

**మిర్యాలగూడ, జూన్ 18,( ప్రజాజ్యోతి ):**

తెలంగాణ ఐకెపి వివోఏ ఉద్యోగులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు వచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఐకెపి వివో ఏ ఉద్యోగుల సంఘం (సిఐటియు) రాష్ట్ర కమిటీ సభ్యుడు సిహెచ్ లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. గురువారం మిర్యాలగూడ మండల ఐకెపి వి వో ఏలు అందరూ సిఐటియు యూనియన్ లో చేరారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చిన్నపాక లక్ష్మీనారాయణ,జిల్లా ఉపాధ్యక్షులు డబ్బికారి మల్లేష్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి వెంకటేశ్వర్లు,మల్లు గౌతమ్ రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి ఎం రవినాయక్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చిలుమల దుర్గయ్య పొడిచేటి సులోచన సిఐటియు కండువాలు కప్పి సంఘంలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు వివోఏలకు మేం అధికారంలోకి వస్తే 18 వేల కనీస వేతనాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చి రెండు సంవత్సరా లు గడుస్తున్నా ఇంత వరకు అమలు చేయలే దని విమర్శించారు. చాలీచాలని వేతనాలతో అర్ధాకలితో వివోఏలు పనిచేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వివోలకు సంబంధంలేని బుధవారం రివ్యూ మీటింగ్స్, ఉల్లాస్ యాప్ లో పని , ఆన్లైన్ పని ఆపాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసం ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.కేంద్ర ప్రభుత్వం పై కార్మిక వర్గం కనీస వేతనాలు,




పిఎఫ్, ఈఎస్ఐ పర్మినెంట్ ఇవ్వాలనిపోరాడుతుంటే పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోట్స్ తెచ్చి కార్మిక వర్గాన్ని దోపిడీ చేయడం కోసం అవకాశం ఇచ్చారని విమర్శించారు.వెంటనే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కోరారు. లేబర్ కోడ్స్ ఈ రాష్ట్రంలో అమలు చేయమని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. 73 షెడ్యూల్ పరిశ్రమల్లో కార్మికుల వేతనాలు పెంపు కోసం ఇచ్చిన జీవోలు సవరించాలని కోరారు. వివో ఎల సమస్యలన్నీ పరిష్కరించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధమవుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలోయూనియన్ నాయకులు జగడం లక్ష్మీపార్వతి, పంబాల విజయలక్ష్మి పెండెం చంద్రకళ, పి నాగలక్ష్మి, ఎం గోవిందమ్మ, కే చంద్రకళ, రేణుక, స్రవంతి ,సువాసిని రజిని తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ




**నార్కట్ పల్లి, జూన్ 18 ( ప్రజా జ్యోతి):**

నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలం పోతినేని పల్లె ప్రాథమిక పాఠశాలలో స్థానిక సర్పంచ్ ప్రజ్ఞాపురం ఉమా, ఉప సర్పంచ్ తనయుడు ఆదిమల్ల గణేష్ విద్యార్థిని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ చిత్తలూరు మల్లికార్జున్ , అంగన్వాడి శంకరమ్మ, భీంపాక జేశువంతు పాల్గొన్నారు.

# వాల్టా చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలని వినతి

**ఆలేరు జూన్ 18 ప్రజా జ్యోతి**





యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో నీటి సమస్యలను తీర్చాలని, వాల్టా చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలని కోరుతూ మాజీ వార్డు మెంబర్ పంతం కృష్ణ మున్సిపల్ కమిషనర్, తహశీల్దార్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పట్టణంలో ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా బోర్లు వేయడం వల్ల పక్కనే ఉన్న బోర్లు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి వాల్టా చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు.

# మోదీ నాయకత్వంలో భారత్‌కు నూతన దిశ

## :-బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకూరి నరసింహ



**దేవరకొండ, జూన్ 18, (ప్రజాజ్యోతి):**

భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు విజయవంతంగా 12 సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ దేవరకొండ మండల శాఖ ఆధ్వర్యంలో, మండల అధ్యక్షులు నేనావత్ రాము నాయక్ నాయకత్వంలో మండల సమావేశం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకూరి నరసింహ మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచ వేదికపై విశిష్ట స్థానం సంపాదించిందన్నారు. గత 12 సంవత్సరాల్లో పేదలు, రైతులు, మహిళలు, యువత, వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిందని పేర్కొన్నారు.దేశ రక్షణ, ఆర్థికాభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణ, డిజిటల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, స్వచ్ఛ భారత్, ఉజ్వల యోజన, జల్ జీవన్ మిషన్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన వంటి పథకాల ద్వారా కోట్లాది మంది ప్రజలు లబ్ధి పొందారని తెలిపారు.ప్రపంచ దేశాలు భారతదేశాన్ని గౌరవించే స్థాయికి తీసుకువెళ్లిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారిదేనని ఆయన అన్నారు. అభివృద్ధి చెందిన భారతదేశం లక్ష్యంగా "వికసిత్ భారత్ -- 2047" దిశగా కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.రాబోయే రోజుల్లో పార్టీ కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, బీజేపీ సిద్ధాంతాలను మరింత బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సీనియర్ నాయకులు నేనావత్ వినోద్ రాథోడ్, చండీశ్వర్, నీలం తిరుపతయ్య, బొడ్డుపల్లి అంజి, మండల ప్రధాన కార్యదర్శి వి. రవీందర్, గిరి, సావిత్రి (మండల ఉపాధ్యక్షులు), దస్రు, శంకర్, జయరాం, లచ్చిరాం, వెంకట్, బాలస్వామి, అంజి, ప్రజాప్రతినిధులు, వివిధ మోర్చాల అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే బాలు నాయక్

కొండమల్లేపల్లి, జూన్ 18, (ప్రజాజ్యోతి):

కొండమల్లేపల్లి మండలంలోని మంత్రియా తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు రామావత్ వాస్రాం కుమార్తె వివాహ వేడుక కొండమల్లేపల్లి పట్టణం సమీపంలోని దేవరకొండ రోడ్డులో ఉన్న జనప్రియ గార్డెన్‌లో ఘనంగా జరిగింది.ఈ వేడుకకు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వధూవరులు పరస్పర ప్రేమాభిమానాలతో, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులను అభినందించి వారి ఆనందంలో భాగస్వాములయ్యారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ సంగీత--సురేష్, మాజీ సర్పంచ్ అరుణ--సక్రు నాయక్, కోలుముంతల పహాడ్ సరస్వతి--రవి నాయక్, బంజారా సంఘం అధ్యక్షుడు లాలునాయక్, మాజీ ఎంపీటీసీ మాడుగుల యాదగిరి, మార్కెట్ డైరెక్టర్ పెద్దిశెట్టి సుధాకర్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ, జేమ్లా నాయక్, రమేష్, దన్కోటి, మంగులాల్, చందర్, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# ఓటరు జాబితా ప్రత్యేక సవరణకు సన్నద్ధం కావాలి: అడిషనల్ కలెక్టర్ హరి సింగ్

**తుంగతుర్తి, జూన్ 18,(ప్రజా జ్యోతి):**

ఓటర్ జాబితా ప్రత్యేక సవరణకు సన్నద్ధం కావాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ హరి సింగ్ తెలిపారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో గురువారం వివిధ రాజకీయ పార్టీలకు తాహసిల్దార్ దయానందం అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో అడిషనల్ కలెక్టర్ భూక్య హరి సింగ్ పాల్గొని బీఎల్ఓలకు శిక్షణా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జూన్ 25 నుంచి జూలై 24 వరకు చేపట్టనున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం, ఇంటింటి గణనపై దిశానిర్దేశం చేశారు. ప్రతి ఇంటికి ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రజలు ఫారాలను సక్రమంగా పూరించి సంబంధిత బీఎల్ఓలకు అందజేసి ఓటరు నమోదు, సవరణ ప్రక్రియలో భాగస్వాములు కావాలని కోరారు.



# ప్రజల మనిషి చిట్యాల సత్తిరెడ్డి

### సత్తిరెడ్డి సంతాప సభలో

### ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

### మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు

**సంస్థాన్ నారాయణపురం,**

జూన్ 18, (ప్రజాజ్యోతి) : చిట్యాల సత్తిరెడ్డి నిత్యం ప్రజల కోసమే తపించేవాడని సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండలం లింగంవారి గూడెంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి మామ చిట్యాల సత్తిరెడ్డి సంతాప సభ గురువారం జరిగింది. ఈ సంతాప సభలో మాజీ ఎమ్మెల్యే ఉజ్జన యాదగిరిరావు, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకుడు రత్నాకర్ రావు, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కే శ్రీనివాస్, సిపిఐ, సిపిఎం, టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు. చిట్యాల సత్తిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం సత్తిరెడ్డి పరితపించేవాడని తెలిపారు. సత్తిరెడ్డి ఆలోచనలను సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ముందుకు తీసుకువెళ్తామని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చన గోని గాలయ్య యాదవ్, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, సిపిఎం నాయకులు దోనూరు నర్సిరెడ్డి, తుమ్మల నర్సిరెడ్డి, ఎండి పాషా, టిఆర్ఎస్ జిల్లా నాయకులు కూసుకుంట్ల సత్తిరెడ్డి, మన్నె ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ జిల్లా కార్యవర్గ సభ్యుడు కత్తుల లక్ష్మయ్య, వివిధ పార్టీల నాయకులు, పాల్గొన్నారు.



# ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించాలి

## మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రాన్ని అందజేసిన బీఎస్పీ పార్టీ నాయకులు,

**ఆలేరు జూన్ 18 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో పలు వార్డుల సమస్యలను పరిష్కరించాలని సమస్యలు ముఖ్యంగా భారత్ గ్యాస్ గోదామునుండి ఆలేరు పెద్ద వాగు వరకు డ్రైనేజీని ఏర్పాటు చేయాలని సిసి రోడ్డు మరియుపరిశుద్ధ పనులను చేపట్టాలని ఆలేరు పట్టణంలో 11వ వార్డు రంగనాయక వీధి దగ్గర వ్యవసాయ భూములవాలే కాల్వల రూపంలో సిసి రోడ్లుఉన్నాయి. సిసి రోడ్డు మరమ్మతు ప్యాచ్ వర్క్ పనులను ప్యాచ్ వర్క్ పనులను ఏర్పాటు పూర్తిచేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు వృద్ధాప్య పెన్షన్ వితంతు పింఛన్ వికలాంగుల పెన్షన్స్ గీతా కార్మికుల పింఛన్ తదితర నూతన పెన్షన్లను వెంటనే మంజూరు చేయాలని రెండో వార్డులోడ్రైనేజీ పారిశుద్ధ దోమల నివారణకుదోమలమందులు కొట్టాలని సమస్యలను పరిష్కరించాలనిఅర్హులు అయినావారందరికీ ఇందిరమ్మపథకాన్నిసంక్షేమ పథకాలన్నీఅందించాలనివార్డుల్లో అధికారులుక్షేత్రస్థాయిలో పరిశీలనచేసిసమస్యలు తక్షణమేపరిష్కరించాలని కోరుతూ,ఆలేరు మున్సిపాలిటీకమిషనర్ కెశ్రీనివాస్ రెడ్డికిబహుజన్ సమాజ్ పార్టీఆధ్వర్యంలో వినతిపత్రాన్నిఅందజేశారు. కార్యక్రమంలోయాదాద్రి భువనగిరిజిల్లాబీఎస్పీ పార్టీఇన్చార్జిమొరిగాడిశ్రీశైలం, బిఎస్పిపార్టీఆలేరునియోజకవర్గం అధ్యక్షులుఎలుగలశ్రీనివాస్, ఇన్చార్జిఎలుగలభాస్కర్ ,పట్టణ అధ్యక్షులుచింతకింది సోమరుషి,ఎండీఅఫ్జల్, నాయకులుతదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం




**మోత్కూరు, జూన్ 18 (ప్రజా జ్యోతి):**

మోత్కూర్ మండల లోని పాలడుగు ప్రాథమికోన్నత పాఠశాలలో ఈ విద్యా సంవత్సరంలో చేరిన నూతన విద్యార్థులకు నర్సరీ, ఒకటవ తరగతి విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం గురువారము నిర్వహించారు. ముందుగా సరస్వతీ దేవికి పూజా కార్యక్రమాలు నిర్వహించి నూతన విద్యార్థులందరికీ సాంప్రదాయ బద్ధంగా అక్షరాభ్యాసం ఉపాధ్యాయులు చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంతటి భగవంతు , పాఠశాల కంటే చైర్మన్ శైలజ, ప్రధానోపాధ్యాయులు యెరెడ్ల కమలాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు వెంకటగిరి, రాములు, విజయ, ప్రశాంతి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి పట్టుకొమ్మలు



**ఆలేరు జూన్ 18 ప్రజా జ్యోతి**

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే దేశానికి పట్టుకొమ్మలని మండల పార్టీ అధ్యక్షుడు గంధ మల్ల అశోక్ అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని మందన పల్లి , కందిగడ్డ తండా గ్రామలలో నూతన గ్రామ శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించగా అధ్యక్షులుగా పూర్మ భాస్కర్ , ఉపాధ్యక్షులుగా నరేష్, తండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా వెంకటేష్, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టవున్ అధ్యక్షులు సాగర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ప్రశాంత్, గ్రామ సర్పంచ్ బోరిలాల్, మండల నాయకులు దూసరి మురళి, నాగరాజు, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్, ఉదయ్, అఖిల్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్రం లో ఫీజు నియంత్రణ చట్టం తీసుకు రావాలి

**ఆలేరు జూన్ 18 ప్రజా జ్యోతి**

అధిక పీసులు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలల మీద చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కాసుల నరేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కమిటీ ఆధ్వర్యంలో ఆలేరు మండల కేంద్రం లోని ఎం ఈ ఓ ఎర్ర లక్ష్మి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షులు కాసుల నరేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలని అలాగే ఆలేరు మండల పట్టణ లోని ప్రైవేటు పాఠశాలలో అడ్మిషన్ ,బస్సు,పుస్తకాలు,యూనిఫాం పేర్లతో అధిక ఫీజులు తీసుకుంటున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ప్రతి విద్య సంస్థ ఫీజు నిర్మాణాన్ని ప్రభుత్వ పర్యవేక్షణలో అమలు చేయాలని ఫీజుల భారం వల్ల విద్యార్థులు చదువు మానేయకుండా చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు

# పాఠశాలలలోని చిన్నారులకు అక్షరాభ్యాసం

**- సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్**



నార్కట్ పల్లి, జూన్ 18 ( ప్రజా జ్యోతి): మండల కేంద్రంలోని ఎంపీ ఎస్ పాఠశాలలో ప్రీ ప్రైమరీ విభాగాన్ని ప్రారంభించి, విద్యార్థుల అభివృద్ధికి స్థానిక మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్ శ్రీకారం చుట్టారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, స్లేట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నరసింహ, వార్డు సభ్యులు జిల్లా మహేష్, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు, తదితరు లు పాల్గొన్నారు.

# శ్రమశక్తి అవార్డు అందుకున్న నాదెళ్ల బాలకృష్ణకి పౌర సన్మానం

**కోదాడ రూరల్, జూన్ 18( ప్రజాజ్యోతి )**

కోదాడ రూరల్ సీనియర్ లైన్ ఇన్‌స్పెక్టర్, సత్యమేవ జయతే సేవా సమితి వ్యవస్థాపకులు నాదెళ్ల బాలకృష్ణ ప్రతిష్టాత్మక 'శ్రమశక్తి' అవార్డును అందుకున్న సందర్భంగా మండల పరిధిలోని రెడ్లకుంట గ్రామంలో గ్రామ ప్రజల ఆధ్వర్యంలో పౌర సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం గ్రామ ప్రజలు శాలువా బొకేతో బాలకృష్ణను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ఆయన విద్యుత్ శాఖలో ప ప్రజలకు అందిస్తున్న సేవలకు, అనేక సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం, కార్మిక శాఖ మంత్రి వినోద్ చేతుల మీదుగా ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని మే 1 తారీఖున ఈ అవార్డును ప్రదానం చేసిందని అన్నారు. ?ఈ సందర్భంగా రెడ్లకుంట గ్రామ



పంచాయతీ కార్యాలయంలో నాదెళ్ల బాలకృష్ణని ఘనంగా సన్మానించామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి పొలంపల్లి కుటుంబరావు, వైస్ సర్పంచి మల్లెల ప్రసాద్ రావు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగవరపు లక్ష్మణరావు, విద్యుత్ శాఖ సిబ్బంది తిరుపతిరావు, శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు రామారావు, అంబరీష్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



# కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీ నిర్వహించిన జిల్లా ఎస్పీ నరసింహ

## షీ టీం, ట్రాఫిక్ పోలీసుల పనితీరును సమీక్షించిన జిల్లా ఎస్పీ

కోదాడ రూరల్, జూన్ 18( ప్రజాజ్యోతి): పోలీస్ స్టేషన్ల వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్‌ను నిశితంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌కు విచ్చేసిన జిల్లా ఎస్పీ కి కోదాడ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, సీఐ రామకృష్ణారెడ్డి, రూరల్ ఎస్ఐ గోపాల్ రెడ్డి మరియు పోలీస్ సిబ్బంది గౌరవ వందనంతో స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ సిబ్బంది నిర్వహించిన కవాతును ఎస్పీ పరిశీలించి, సిబ్బంది యూనిఫాం, పోలీస్ కిట్లను తనిఖీ చేశారు.అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటి, పరిసరాల పరిశుభ్రతను పర్యవేక్షించారు.?అనంతరం పోలీస్ సిబ్బందితో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎస్పీ పలు కీలక సూచనలు చేశారు.మండల పరిధిలో నమోదవుతున్న కేసుల వివరాలు, దర్యాప్తు స్థితిగతులు, కోర్టు కేసుల రికార్డులను నిశితంగా పరిశీలించారు. కేసులు, ఫిర్యాదులను ఎట్టి పరిస్థితుల్లోనూ పెండింగ్‌లో పెట్టకుండా వేగంగా, వృత్తి నైపుణ్యంతో దర్యాప్తు పూర్తి చేయాలని ఆదేశించారు.స్టేషన్ రిసెప్షన్ సెంటర్ పనితీరును పరిశీలిస్తూ,స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో అత్యంత గౌరవంగా, మర్యాదగా నడుచుకోవాలని, వారికి మెరుగైన సేవలు అందించి పోలీసు వ్యవస్థపై భరోసా కల్పించాలని సిబ్బందికి సూచించారు. సిబ్బంది అంతా కలిసికట్టుగా పని చేస్తూ, స్థానిక సమస్యలపై వేగంగా సమాచారం సేకరించి నేరాల నియంత్రణకు కృషి చేయాలన్నారు.

### ?సరిహద్దు ప్రాంతాలపై ప్రత్యేక నిఘా

?కోదాడ ప్రాంతం తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ముఖద్వారంగా, సరిహద్దుగా ఉన్నందున అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ స్పష్టం చేశారు.అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిరంతర నిఘా ఉంచి నేరాలను సమర్థవంతంగా అరికట్టాలన్నారు. రౌడీ షీటర్లు,



అలవాటుగా నేరాలకు పాల్పడే పాత నేరస్తుల కార్యకలాపాలను ఎప్పటికప్పుడు నమోదు చేస్తూ ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో ఉంచాలన్నారు. మండల పరిధిలోని గ్రామాలలో క్షేత్ర స్థాయిలో రాత్రి గస్తీ, పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాల నివారణకు గట్టి చర్యలు చేపట్టాలన్నారు.నేరాల నియంత్రణలో, సమాచార సేకరణలో "గ్రామ పోలీస్ అధికారి" వ్యవస్థ అత్యంత కీలకమని, ఈ వ్యవస్థను క్షేత్రస్థాయిలో మరింత పటిష్టం చేయాలని ఆదేశించారు.

### ?ఇళ్ల వద్దకే వచ్చి ఫిర్యాదుల స్వీకరణ..

?మహిళలు, విద్యార్థినుల భద్రతకు పోలీస్ శాఖ అత్యున్నత ప్రాధాన్యత ఇస్తుందని ఎస్పీ నరసింహ పేర్కొన్నారు. మహిళలపై వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వేధింపుల సమాచారాన్ని డయల్ 100 లేదా 112 కు



అందించవచ్చని, బాధితుల ఇబ్బందులను గుర్తించి ఇంటికి వచ్చి మరీ ఫిర్యాదులు తీసుకుని కేసులు నమోదు చేసే విధానాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు.

ఈ క్రమంలోనే కోదాడ షీ టీం కార్యాలయాన్ని పరిశీలన

మహిళల, విద్యార్థుల భద్రతా చట్టాలపై కళాశాలలు, కాలనీల్లో విస్తృతంగా అవగాహన సదస్సులు నిర్వహించాలని షీ టీం సిబ్బందిని ఆదేశించారు.

### ?ట్రాఫిక్ నియంత్రణకు 'ఆపరేషన్ రోప్'

?రహదారుల వినియోగంలో వాహనదారులు ముందస్తు జాగ్రత్తలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని ఎస్పీ సూచించారు. రోడ్డు భద్రతపై పోలీసులు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. అనంతరం కోదాడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను పరిశీలించి, పట్టణంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా 'ఆపరేషన్ రోప్' కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, సామాన్య ప్రజలకు, వాహనదారులకు రోడ్లపై ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని స్పష్టం చేశారు.?ఈ వార్షిక తనిఖీ కార్యక్రమంలో కోదాడ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, సీఐ రామకృష్ణారెడ్డి, డీసీఆర్‌బీ సీఐ మగ్దుం అలీ, ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి, రూరల్ ఎస్సై గోపాల్ రెడ్డి, షీ టీం ఎస్ఐ మల్లేశం, స్టోర్ ఆర్ఎస్ఐ అఖిల్, డీసీఆర్‌బీ సిబ్బంది ఏఎస్ఐ అంజన్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ శేఖర్ రెడ్డి, ఎస్పీ సీసీ సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేట్ ఫీజు దోపిడీ నిరసిస్తూ... ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

**మిర్యాలగూడ, జూన్ 18,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ పట్టణంలో ప్రైవేటు పాఠశాలలో ఫీజుల దోపిడీ అరికట్టాలని గురువారం బీసీ, ఎస్సీ ,ఎస్టీ సంఘాల ఆధ్వర్యంలో స్థానిక ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహం ఎదుట ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో విచ్చలవిడిగా విద్యా వ్యాపారంకొనసాగుతున్నప్పటికీ ప్రభుత్వ అధికారులు వారిపై చర్యలుతీసుకోకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆర్థికంగా ఎంతో నష్టపోతున్నారన్నారు. అడ్మిషన్ల , స్కూల్ ఫీజు, పుస్తకాలు, పేరిట వేలకు వేల రూపాయలు వసూళ్లు చేస్తున్న కూడా ప్రభుత్వప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు ఎందుకు కట్టడి చేయడం లేదో అర్థం కాని పరిస్థితి ఉంది అన్నారు.ప్రభుత్వం పేదల పక్షాన ఆలోచన చేసి ప్రైవేటు పాఠశాలలో ఫీజుల దోపిడీకి అడ్డుకట్ట వేస్తే ఎంతోమంది నిరుపేదలుమధ్యతరగతి ప్రజలు పిల్లలు ఉన్నత చదువులు చదువుకునే అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వం ఎందుకు స్పందించట్లేదన్నారు. మిర్యాలగూడలో అత్యధికంగావిద్యాసంస్థలు ఏర్పాటు చేసుకొని వారి ఇష్టానుసారంగా ఫీజులు నిర్వహించుకొని విద్యా వ్యాపారమే లక్ష్యంగాయాజమాన్యాలు డబ్బులు వసూళ్లు చేస్తుంటే కట్టడి చేయాల్సినటువంటి ప్రజాప్రతినిధులు ,విద్యాశాఖ అధికారులు ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నించారు.పేద ప్రజలు మధ్యతరగతి ప్రజలు చదువుకునేందుకు వీలుగా ప్రభుత్వం



ఉండాలి కానీ పేదవానికి విద్య దక్కకుండా చేస్తున్న ఈ ప్రైవేటు యాజమాన్యాలకు మద్దతుగా ఉండకూడదని ఆయన అన్నారు.మిర్యాలగూడలో ఫీజులు కట్టడి చేయకుంటే మాత్రం విద్యాశాఖ అధికారుల కార్యాలయాలు ప్రజాప్రతినిధుల కార్యాలయాలు ముట్టడి చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలోమాల మహానాడు విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సురేష్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జక్కా నాగేశ్వరరావు, గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు లావురి రవీందర్ నాయక్, బీసీ యువజన సంఘం జిల్లా కన్వీనర్ సిద్ధం రాజు, లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు సైదా నాయక్, బీసీ యువజన సంఘం పట్టణ నాయకులు పట్టేటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గుడిసెలు లేని మున్సిపాలిటీగా మారుస్తాం

**- ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ**

**- ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి**



**హాలియా,జూన్18(ప్రజా జ్యోతి)**

హాలియా మున్సిపాలిటీని గుడిసెలు లేని ఆదర్శ మున్సిపాలిటీగా మార్చడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు.గురువారం మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ గృహ పథకం మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ గృహ పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత ప్రాతిపాదికన శాశ్వత గృహాలను అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. నిరుపేదల ముఖాల్లో ఆనందం చూడటమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, మున్సిపల్ కమిషనర్ కే.రవీందర్ రెడ్డి,వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్,కౌన్సిలర్ లు బొంగరాల యేసు రాజు,చిట్టి ప్రోలు శ్రీదేవి కరుణాసాగర్,మహమ్మద్ గౌహర్ జబీన్ మజహర్,చేరుపల్లి ముత్యాలు,పిల్లి చంద్రకళ ఆంజనేయులు,దేపావత్ ప్రసాద్ బాబు,యడవల్లి మేరీ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జునసాగర్‌లో కుండపోత వర్షం

**ఉరుములు,మెరుపులతో భారీ ఎదురుగాలు**

**చెరువులైన పరిసర ప్రాంతాలు**

**నాగార్జునసాగర్ జూన్ 18ప్రజా జ్యోతి**

నాగార్జునసాగర్ పట్టణంలో వరుణుడు ప్రతాపం చూపించాడు.గురువారం సాయంత్రం సాగర్ పరిసర ప్రాంతాల్లో రికార్డు స్థాయిలో భారీ వర్షం నమోదైంది,గత కొన్ని నెలలుగా ఎన్నడూ లేని విధంగా,ఆకాశానికి చిల్లు పడిందా అనే రీతిలో ఉరుములు, మెరుపులతో కూడిన కుండపోత వర్షం పట్టణాన్ని ముంచెత్తింది.ముఖ్యంగా హిల్ కాలనీ,పైలాన్ కాలనీ లతో పాటు నాగార్జునసాగర్ చుట్టుపక్కల ప్రాంతాలు భారీ వర్షపాతంతో జలమయమయ్యాయి.మధ్యాహ్నం వరకు సాధారణంగా ఉన్న వాతావరణం,సాయంత్రం సమయంలో ఒక్కసారిగా మారిపోయింది.దట్టమైన నల్లటి మబ్బులు కమ్ముకొని, ఊహించని రీతిలో భారీ శబ్దాలతో ఉరుములు,మెరుపులు,సంభవించాయి,దాదాపు



రెండు గంటల పాటు ఎడతెరిపి లేకుండా కురిసిన ఈ భారీ వర్షానికి సాగర్ పట్టణం తడిసి ముద్దయింది.భారీ వర్షపాతం నమోదు కావడంతో హిల్ కాలనీ,పైలాన్ కాలనీల్లోని అంతర్గత రహదారులు, నాలాలు ఉధృతంగా ప్రవహించాయి. లోతట్టు ప్రాంతాల్లోని నివాస గృహాల్లోకి
వ్యాపార సముదాయాల్లోకి వర్షపు నీరు చేరింది,రోడ్లపై మోకాళ్ళ లోతు నీరు ప్రవహించింది,భారీ మెరుపులు, ఈదురు గాలుల ధాటికి పలుచోట్ల చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి.రక్షణ చర్యల్లో భాగంగా విద్యుత్ శాఖ అధికారులు సరఫరాను నిలిపివేయడంతో సాగర్ పట్టణమంతా గంటల తరబడి విద్యుత్ సరఫరా నిలిచిపోఇంది,చుట్టుపక్కల గ్రామాల్లో సైతం విద్యుత్ స్తంభాలకు అంతరాయంతో విద్యుత్ సరఫరా నిలిచిపోఇంది.

# ఎమ్మార్పీ ధరలకే ఎరువులను విక్రయించాలి

**హాలియా,జూన్18(ప్రజా జ్యోతి)**

రైతులకు సకాలంలో నిర్ణీత ధరలకే ఎరువులు విత్తనాలు అందేలా చూడటమే లక్ష్యంగా వ్యవసాయ అధికారులు తనిఖీలు చేపట్టారు. గురువారం హాలియా పట్టణంలోని పలు ఎరువుల విక్రయ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా దుకాణాల్లోని నిల్వలు రికార్డులను పరిశీలించిన అనంతరం డీలర్లకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.నిర్ణీత ధరలకంటే నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.రాబోయే రెండు రోజుల్లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా యూరియా బుకింగ్ యాప్ ను ప్రారంభించనుందని తెలిపారు.ఈ యాప్ అందుబాటులోకి రానున్న నేపథ్యంలో డీలర్లు అందరూ ముందస్తుగా అప్రమత్తమై రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆయన వెంట నకిరేకల్ ఏ డి ఏ అనుముల వ్యవసాయ అధికారి ఉన్నారు.



# కృష్ణా నదిలో ప్రమాదకరంగా పడవ ప్రయాణం

**లైఫ్ జాకెట్ లేకుండా, పరిమితికి మించి ప్రయాణం**

**విహార యాత్ర కాకూడదు విషాదం**

**పాలకవీడు, జూన్ 18(ప్రజా జ్యోతి ):**

సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం లోని మహంకాళి గూడెం వద్ద కృష్ణా నదిలో ప్రమాదకరంగా బోట్ ప్రయాణం చేస్తున్న నిర్వాహకులు. ఆంధ్రా లోని గోదావరి లో పరిమితి కి మించి బోట్ ప్రయాణం తో బోట్ మునిగి పలువురు వ్యక్తులు గల్లంతు అయిన సంఘటన, రీసెంట్ గా గోవాలో విహార యాత్రకు వెళ్లిన ప్రయాణికులు బోట్ మునిగి పలువురు ప్రాణాలు కోల్పోయారు. సరదాగా చేసే విహార యాత్ర విషాదంగాఅరకుండా ఉండాలంటే పరిమితి కి మించ ప్రయాణికులను బోట్ ఎక్కించ కూడదు, ప్రతి వ్యక్తి కి లైఫ్ జాకెట్ ఉండాలి, క్యాండీషన్ గల బోట్ అయి ఉండాలి, నైపుణ్యం గల వ్యక్తి బోట్ నడిపే వ్యక్తి ఉండాలి. ఇలాంటి నిబంధనలు ఏమి పాటించకుండా బొట్ నడపటం వలన ప్రమాదం జరిగాక ఏమీ చేసినా ప్రయోజనం శున్యం, చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు



చందంగా ఉంటది. అధికారులు తక్షణం స్పందించి బొట్ యజమానులకు నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ప్రజలు సూచిస్తున్నారు.శుక్రవారం, ఆదివారం దర్గా వద్దకు వచ్చే భక్తులు ఎక్కువగా ఈ బొట్ ప్రయాణం చేస్తుంటారని ఈ విషయం అధికారులు దృష్టిలో ఉంచుకొని తగు చర్యలు తీసుకోవాలి. అధికారులకి ఎన్నిసార్లు పిర్యాదు చేసిన పట్టించుకోట్లేదు ఎలాంటి అనుమతులు సేఫ్టీ లేకుండా బోట్ నిర్వహిస్తున్నారు ప్రమాదం జరగకముందే అధికారులు చర్యలు తీసుకొని పుష్కర ఘాట్ కు జానపహాడ్ దర్గా నుండి వచ్చే భక్తులకు భద్రత కలిపించాలి.

# అర్హులైన ఓటర్లను నమోదు చేయడానికి బి ఎల్ ఓ లకు ఒకరోజు శిక్షణ



**పాలకీడు, జూన్ 18(ప్రజా జ్యోతి ):**

తెలంగాణ భారత ఎన్నికల సంఘం అర్హులైన పౌరులను ఓటరు జాబితాలో చేర్చి అనర్హులను జాబితా నుండి తొలగించేందుకు జూన్ 25 నుండి జూలై 25 వరకు నిర్వహించే కార్యక్రమానికి ఓటర్లు సహకరించాలని పాలకీడు తహసిల్దార్ వాజీద్ అలీ కోరారు. పాలకీడు మండల కేంద్రంలోని రైతు వేదికలో బి ఎల్ ఓ లకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఓటర్ కు ఓటరు నమోదు ఫారం అందించి వారి పూర్తి వివరాలుతో పాటు నూతన ఫోటోలను జత చేసి వారి పుట్టిన తేదీ, ఆధార్ నెంబరు, ఫోన్ నెంబర్, ఇంటి నెంబర్ తో సహా తల్లిదండ్రుల, భాగస్వామి యొక్క వివరాలు నమోదు చేయించుకోవాలని తెలిపారు బి ఎల్ వో లకు శిక్షణ అనంతరం దరఖాస్తు ఫారాలు ఇతర సామాగ్రిని అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో మండల తహసీల్దార్ వాజీద్ అలీ, మాస్టర్ ట్రైనర్ శ్రీనయ్య, మండల అగ్రికల్చర్ ఏవో కళ్యాణ్ చక్రవర్తి,మండల ఆర్ ఐ రవీంద్ర బాబు,జీపీవోలు, బి ఎల్ ఓ సూపెర్వైసర్లు, బి ఎల్ ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# నియంతృత్వ పోకడలతో పట్టణాన్ని అభివృద్ధి చేయలేకపోతున్నారు.

**నార్కట్ పల్లి, జూన్ 18 ( ప్రజా జ్యోతి):**

నకిరేకల్ఎమ్మెల్యే వేముల వీరేశం జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి ఇరువురి నియంతృత్వ పోకడలతో నార్కట్ పల్లి పట్టణం దరిద్రంగా తయారయిందని బిఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షులు పుల్లెంల వెంకట్ ఆరోపించారు. స్థానిక పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... గత ప్రభుత్వ హయాంలో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కోట్ల రూపాయల నిధులతో నార్కట్ పల్లి పట్టణాన్ని సెంట్రల్ లైటింగ్ డివైడర్ ఇరువైపుల ఆహ్లాదకరమైన రోడ్ల మరమ్మత్తులతో పట్టణ సుందరీకరణకు రూపులు దిద్దితే కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధికి తోడ్పాటు లేకుండా ఎక్కడ వేసిన గొంగడిలా పట్టణాన్ని నాశనం చేశారని ఎద్దేవా చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం పాలన చేతికి వచ్చిన నాటి నుండి గ్రామాల్లోని చోట మోటా నాయకులు పెత్తనం కోన సాగిస్తూ ప్రజా పాలన మాది అంటూ ప్రగడపాలు పలుకుతున్నారని ఎద్దేవ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేరుకే ఉంది కానీ క్షేత్రస్థాయిలో బిఆర్ఎస్ పార్టీ ఉందని పేర్కొన్నారు నేడు నకిరేకల్ లో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో జరిగే బిఆర్ఎస్ ఆత్మీయ సమావేశానికి అత్యధికంగా కార్యకర్తలు హాజరు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కొప్పు ప్రవీణ్, తొగరవెల్లి నాగరాజు, పగిళ్ల శివశంకర్ ప్రసాద్, దుబ్బాక అరుణ్ అక్కెనపల్లి రాకేష్, తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేద విద్యార్థిని మహేశ్వరి కి ఎన్ ఆర్ ఐ చేయూత...!

**మిర్యాలగూడ, జూన్ 18,( ప్రజాజ్యోతి ):**

సరస్వతి కటాక్షం ఉన్నా.. లక్ష్మీ కటాక్షం లేని నిరుపేద గిరిజన కుటుంబానికి చెందిన చదువుల తల్లి మహేశ్వరికి స్థానిక పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, మట్టి మనిషి వేనేపల్లి పాండురంగారావులు అండగా నిలవగా, ఆమె చదువుకి అయ్యే ఖర్చు భరిస్తూ ఎన్నారై గుమ్మిత నవీన్ రెడ్డి ఆదుకున్నారు. మిర్యాలగూడ పట్టణం సీతారాంపురం కు చెందిన ధనావత్ మహేశ్వరి కేశవ మెమోరియల్ లో సీఎస్సీ ఏఐఎంఎల్ లో ఫ్రీ సీటు సాధించింది. మహేశ్వరికి తండ్రి చనిపోగా, తల్లి కూలి పని చేసి జీవనం సాగిస్తుంటుంది. తినటానికి పూట గడవని పరిస్థితి లో చిన్నారి హైదరాబాదులో చదవాలంటే ప్రైవేట్ హాస్టల్లో ఉండి చదవాల్సిన పరిస్థితి. ఇటువంటి గడ్డు పరిస్థితిలో సామాజికవేత్త, మట్టి మనిషి మేనేపల్లి పాండురంగారావు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి దృష్టికి పరిస్థితిని వివరించాడు.అమెరికాలో స్థిరపడినట్టువంటి ఎన్ఆర్ఐ గుమ్మిత నవీన్ రెడ్డి తో మాట్లాడి పరిస్థితిని వివరించడంతో ఆమెకు ఏప్రిల్ నెల నుండి 2026-2027 ఎకడమిక్ ఇయర్ మొత్తానికి హాస్టల్ ఖర్చులకు ప్రతినెల 5 వేల రూపాయలు ఏర్పాటు చేస్తానని హామీ



ఇవ్వడం జరిగింది. గతంలో కూడా గుమ్మిత నవీన్ రెడ్డి పేదలకు లాప్టాప్ లు, వికలాంగులకు ట్రై సైకిళ్ళు,ఆటల పోటీలకు అనేక రకాలుగా మిర్యాలగూడ ప్రాంతంలో సహకారం చేయడం జరిగినది. తమ పరిస్థితి చూసి చలించి ఆర్థికంగా ఆదుకున్న, అండగా నిలిచిన వారికి మహేశ్వరి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. మహేశ్వరికి మొదటి నెల 5 వేల రూపాయలను అందజేశారు. ఈ క్రమంలో చిన్నపంగ శ్రవణ్,నూకల శ్రీమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమృద్ధిగా యూరియా నిల్వలు -- సాఫీగా పంపిణీ

**మునగాల, జూన్ 18 (ప్రజా జ్యోతి):**

మునగాల మండలంలోని రైతులకు యూరియా ఎరువుల పంపిణీ గురువారం నుంచి సజావుగా ప్రారంభమైంది. మండలంలోని మూడు ప్రైవేట్ డీలర్లు, నాలుగు సహకార సంఘాల ద్వారా యూరియా పంపిణీ చేపట్టారు. ప్రారంభంలో కొంతసేపు నెట్‌వర్క్ సమస్య తలెత్తినప్పటికీ, అధికారులు వెంటనే చర్యలు తీసుకోవడంతో బుకింగ్ ప్రక్రియ సాధారణ స్థితికి చేరుకుంది.

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రైతులు ఫెర్టిలైజర్ యాప్ ద్వారా యూరియాను బుక్ చేసుకుని పొందారు. ఒక్కరోజులోనే 6,114 యూరియా బస్తాలను 1,675 మంది రైతులు ఫెర్టిలైజర్ యాప్ ద్వారా బుక్ చేసుకుని తీసుకోవడం విశేషం. ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి కాని రైతులకు అక్కడికక్కడే నమోదు ప్రక్రియ పూర్తి చేసి యూరియా అందజేశారు.

అధికారులు మాట్లాడుతూ, శనివారం ఉదయం నుంచి మరోసారి ఫెర్టిలైజర్ యాప్‌లో యూరియా బుకింగ్ అందుబాటులో ఉంటుందని



తెలిపారు. జిల్లాలోనూ, మునగాల మండలంలోనూ రైతుల అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, భవిష్యత్తులో కూడా నిరంతరంగా సరఫరా కొనసాగుతుందని పేర్కొన్నారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, తమకు అవసరమైన యూరియాను యాప్ ద్వారా బుక్ చేసుకోవాలని సూచించారు. అలాగే యాప్‌లో మొబైల్ నంబర్ లింక్ కాకపోవడం, ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తికాకపోవడం లేదా ఇతర సాంకేతిక సమస్యలు ఎదురైన రైతులు సంబంధిత ఏఈఓలను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజు, సహకార సంఘాల కార్యదర్శులు బసవయ్య, ప్రవీణ్, శ్రీనివాస్, సుధాకర్, డీలర్లు రాజేష్, రామ్ రెడ్డి, ప్రసాద్ మరియు పలువురు రైతులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**అడవుల విస్తీర్ణాన్ని పెంచడమే లక్ష్యం**

**నాగార్జునసాగర్ ఎఫ్డీఓ సంగీత**

**నెల్లికల్ పార్కులో అటవీ అధికారుల వనమహోత్సవం**

**నాగార్జునసాగర్ జూన్ 18 ప్రజా జ్యోతి**

పర్యావరణ సమతుల్యతను కాపాడటానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అలాగే తగ్గిపోతున్న అడవుల శాతాన్ని పెంచడం మన అందరి బాధ్యత అని నాగార్జునసాగర్ ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ సంగీత అన్నారు, గురువారం నెల్లికల్ అర్బన్ పార్కులో అటవీ శాఖ అధికారుల సమక్షంలో నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పార్కు ప్రాంగణంలో ఆమె స్వయంగా మొక్కలు నాటారు.అనంతరం ఎఫ్డీఓ సంగీత మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో పర్యావరణ పరిరక్షణ అనేది కేవలం ఒక కార్యక్రమం కాదు,అది మన బాధ్యత.రాబోయే తరాలకు స్వచ్ఛమైన గాలిని,మెరుగైన వాతావరణాన్ని అందించాలంటే అడవుల విస్తీర్ణాన్ని పెంచడం ఒక్కటే మార్గం.అర్బన్ పార్కులను మరింత పచ్చదనంతో తీర్చిదిద్ది,ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని



అందించేందుకు అటవీ శాఖ నిరంతరం కృషి చేస్తోంది.కేవలం మొక్కలు నాటడమే కాకుండా,నాటిన ప్రతి మొక్కను సంరక్షించి వృక్షాలుగా మార్చాల్సిన బాధ్యత మనపై ఉంది, అని ఆమె స్పష్టం చేశారు.అడవుల రక్షణకు అటవీ శాఖ అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ తమవిధులను నిర్వర్తించాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు.ఈ వనమహోత్సవంలో అటవీ శాఖ సెక్షన్ ఆఫీసర్ రమేష్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గణిత ప్రతిభావంతులను ప్రోత్సాహించిన దాశ్రీ

నార్కట్ పల్లి, జూన్ 18 ( ప్రజా జ్యోతి): ప్రభుత్వహాస్టల్ ఉండి చదువుకున్నోడు, నేరడలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ గణిత ఉపాధ్యాయులు ,నల్లగొండ జిల్లా తెలంగాణ సాహితి ఉపాధ్యక్షులు, ప్రస్తుతం ప్రభుత్వ జూనియర్ కళాశాల నాగార్జున సాగర్ లో అధ్యాపకులుగా పని చేస్తున్న 'దాసరి శ్రీరాములు' తన బాల్యంలో విద్యాబుద్ధులు నేర్పిన చదువుల తల్లిని, మన నార్కెట్పల్లి ప్రభుత్వ బడిని మరువలేదు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నార్కట్ పల్లి పాఠశాల,
నందు నేర్చుకున్న చదువు,జ్ఞానం, విజ్ఞానంలే తన అతి పేదరికమును జయించుటంలో తోడ్పడినవని, ఇంకా "గణితం" సబ్జెక్టు అనేది తార్కికత్వం, ఏకాగ్రత, ఖచ్చితత్వం గలది. కాబట్టి అందులో చాలా ఎక్కువ మార్కులు తెచ్చుకున్న ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రతి సంవత్సరం నగదు బహుమతులు ఇచ్చి ప్రోత్సహిస్తునట్లుగానే, ఈ సంవత్సరం కూడా నిన్న జిల్లా పరిషత్ హై స్కూల్ నార్కట్పల్లిలో జరిగిన ఒక కార్యక్రమంలో తన తల్లిదండ్రులు "దాసరి సత్తమ్మ సాయిలు విద్యా, సాహిత్య సేవా సంస్థ" పేరు మీద రు.6,700/- లను నగదు బహుమతులు ఇచ్చి గణితంలో ప్రతిభను కనపరిచిన విద్యార్థులను అభినందించారు.
ఈ సందర్బంగా శ్రీ దాసరి శ్రీరాములు మాట్లాడుతు.. మన వ్యక్తిగత జీవితాలనే గాక సమాజాన్ని, దేశాన్ని బాగుచేసే సామర్థ్యం చదువుకే గలదని, అందులో క్రమశిక్షణ, పని సౌందర్యం గలది గణితశాస్త్రమని దానిని ఒంట బట్టించుకోవాలని విద్యార్థులను



కోరారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల గజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు శ్రీ రాములుమాట్లాడుతూ.... విద్యార్థులు చక్కగా చదువుకొని బంగారు భవిష్యత్తును ఏర్పర్చుకోవాలని మన ప్రభుత్వ పాఠశాలలో పేదరికముతో మగ్గిన దాసరి శ్రీరాములు గారు చదివి తిరిగి ప్రభుత్వ పాఠశాలలలో లెక్కల్లో రాణిస్తున్న విద్యార్థులను ప్రోత్సహిస్తు, ఉన్నత స్థాయికి మీరు ఎదగాలని కోరుతూ అభినందనలు తెలియజేశారు
ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నార్కట్పల్లి గణితోపాధ్యాయులు వెంకట రాజు, సరిత, మంగమ్మ మేడంలు,మిగతా ఉపాధ్యాయ బృందం, సిబ్బంది పాల్గొన్నారు పురస్కారం పొందిన విద్యార్థులను, ప్రోత్సహించిన శ్రీరాములు సర్ గారికి అభినందనలు తెలియజేశారు.

# చిన్నారుల సమగ్ర వికాసమే సంస్కార్ స్కూల్ లక్ష్యం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 18(ప్రజాజ్యోతి)




:నేటి పోటీ ప్రపంచంలో విద్యతో పాటు సంస్కారం,విలువలు,వ్యక్తిత్వ వికాసం కూడా అత్యంత అవసరమని సంస్కార్ స్కూల్ కరస్పాండెంట్ గుండా సతీష్ అన్నారు.స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మి మశ్వేతతో కలిసి పట్టణంలోని నల్లాలబావి ఎదురు సందులో నూతనంగా సంస్కార్ స్కూల్ ను
ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారులలో సృజనాత్మకత,నాయకత్వ లక్షణాలు,సామాజిక బాధ్యత పెంపొందించేలా విద్యాబోధన అందిస్తామని తెలిపారు.ఆధునిక సౌకర్యాలు, నిపుణులైన ఉపాధ్యాయ బృందంతో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బలమైన పునాది వేయడం తమ సంకల్పమని అన్నారు.తమ పాఠశాలలో నర్సరీ నుంచి ఏడవ తరగతి వరకు డిజిటలైజ్ క్లాస్ విధానంలో విద్యా బోధన చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కళ్యాణి,జ్యోత్స్న,మనీషా,గీత,మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా పున్న జగన్ మోహన్

రామన్నపేట, జూన్ 18( ప్రజా జ్యోతి)

రామన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పున్న జగన్ మోహన్‌ను నియమిస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఉత్తర్వులు జారీ చేసింది.టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, బీర్ల ఐలయ్య ఈ నియామకాన్ని ఆమోదించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు.పార్టీని గ్రామీణ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయడంతో పాటు కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని నూతన అధ్యక్షుడు పున్న జగన్



మోహన్‌కు పార్టీ నాయకత్వం సూచించింది. ఈ నియామకానికి సహకరించిన ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కు, మండల పార్టీ మాజీ అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డికి, జిల్లా నాయకులు గంగుల వెంకట్ రాజిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# హాలియాలో బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

హాలియా,జూన్18(ప్రజా జ్యోతి)

నిరుద్యోగులు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఫీజుల నియంత్రణ పరిష్కారం కోసం సీఎం ఇంటి ముట్టడి కార్యక్రమం నేపథ్యంలో గురువారం తెల్లవారు జామున హాలియాలో పోలీసులు ముందస్తు అరెస్ట్ చేపట్టారు.ఈ క్రమంలో హాలియాలో బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ మలిదశ ఉద్యమకారులు వర్ర వెంకట్ రెడ్డి, వడ్డే సతీష్ రెడ్డి,సురభి రాంబాబు, షేక్ హుస్సేన్,రావులపాటి ఎల్లయ్య,పెరుమాళ్ళ రాంబాబు, పగడోజు సైదాచారి,సీతారాల మహేష్,ధూపాటి మధుసూదన్ రాజు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.




# పార్మర్ రిజిస్టర్ చేసుకున్న రైతులకే యూరియా

## జిల్లా వ్యవసాయ అధికారి జి. శ్రీధర్ రెడ్డి



పాలకవీడు, ఒబఅవ18(ప్రజా జ్యోతి ):

జిల్లా వ్యవసాయ అధికారి జి శ్రీధర్ రెడ్డి గురువారం రోజున పాలకీడు మండలంలోని జాన్ పహాడ్, పాలకీడు గ్రామాలలోని ఎరువుల షాపులు తనిఖీలు చేయడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ 18.06.26 నుంచి యూరియా యాప్ ప్రారంభం అయినందున రైతు సోదరులందరూ ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా యూరియాని బుకింగ్ చేసుకోవాలని సూచించారు.
యూరియా బుక్ చేసుకోవడానికి ఈ క్రింది సూచనలు పాటించాలని 1. యూరియా బుక్ చేసుకోవడం కొరకు ముందుగా మీ యొక్క ఫోన్లో ఉన్నటువంటి యాప్ ని అప్డేట్ చేసుకోగలరు. తర్వాత మీ ఫోన్ నెంబర్ ని పట్టా బుక్కు నెంబర్ కి లింక్అయిందో లేదో సరి చూసుకోగలరు 2. ఆ తర్వాత మీ యొక్క సాగు విస్తరణని ధృవీకరించగలరు 3. ఆ తర్వాత బుకింగ్ లోకి వెళ్లి యూరియాని విడుదలవారీగా బుకింగ్ చేసుకోగలరు.ఒకవేళ మీకు ఎటువంటి సమస్యలు ఉన్న మీ సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారి ని సంప్రదించాలని తెలిపారు. యూరియా బుక్ చేసుకున్న రైతులు తప్పకుండా1. పట్టా బుక్కు జిరాక్స్2. .ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని బుకింగ్ చేసుకున్న షాప్/సొసైటీకి కు వెళ్లి యూరియాని తీసుకోగలరు.
ప్రతి రైతు కూడా తప్పకుండా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి, అలా చేసుకున్న రైతులకు మాత్రమే యూరియా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

# బీజేపీకి తీరని లోటు -- మేకల వెంకటేశ్వర్లు సేవలు చిరస్మరణీయం

గరిడేపల్లి,జూన్ 18(ప్రజా జ్యోతి):
తెలంగాణ మలిదశ ఉద్యమ పోరాట యోధుడు,భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మేకల వెంకటేశ్వర్లు అకాల మరణం పార్టీకి తీరని లోటని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ కేంద్ర నాయకుడు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు.గురు వారం మండలంలోని గడ్డిపల్లి గ్రామంలో మేకల వెంకటేశ్వర్లు స్వగృహంలో నిర్వహించిన సంతాప సభలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ పార్టీ అభివృద్ధి కోసం వెంకటేశ్వర్లు నిరంతరం కృషి చేశారని కొనియాడారు.క్రమశిక్షణ, అంకితభావం,పట్టుదలతో పనిచేసిన ఆయన సేవలు పార్టీ కార్యకర్తలకు ఆదర్శమని పేర్కొన్నారు.చిన్న వయసులోనే ఆయన మృతి చెందడం బాధాకరమని,బీజేపీ ఒక నిబద్ధత గల నాయకుడిని కోల్పోయిందని అన్నారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో టెలికాం అడ్వైజరీ కమిటీ మాజీ బోర్డు మెంబర్లు సంధ్యాల సైదులు,పోకల వెంకటేశ్వర్లు,జిల్లా కార్యదర్శి తాళ్ల నరేందర్ రెడ్డి,గరిడేపల్లి,పెన్ పహాడ్ మండల అధ్యక్షులు కుక్కడపు వెంకటేశ్వర్లు,తాళ్లపల్లి మధు,పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ముహూర్తం తర్వాత... భద్రతే ముఖ్యమంటూ..!
# నూతన భవనంలోకి మారిన ఎస్ టి ఓ

## ఊపిరి పీల్చుకున్న సిబ్బంది,పెన్షనర్లు





**మిర్యాలగూడ, జూన్ 18, ( ప్రజాజ్యోతి ):**

అసలే వర్షాకాలం... శిధిలావస్థలో ఉన్న ఉప కోశాధికారి కార్యాలయం.. బిక్కు బిక్కు మంటూ గడుపుతున్న సిబ్బంది ఇక్కట్లు తొలగిస్తూ.. గురువారం నూతన భవవనంలోకి ప్రవేశించి కార్యకలాపాలు ప్రారంభించడం తో సిబ్బంది,పెన్షనర్లు ఊపిరి పీల్చుకున్నారు. సుమారు 50లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన నిర్మాణ పనులు సుమారు 4 నెలల క్రితం పూర్తయ్యాయి. భవనం సిద్ధమైనప్పటికీ ప్రారంభానికి నోచుకోకపోవడంతో శిధిలావస్థలో ఉన్న భవనంలోనే విధులు నిర్వహించాల్సిన పరిస్థితి ఉండేది.ప్రారంభోత్సవానికి ఉన్నతాధికారుల గ్రీన్ సిగ్నల్ కోసం ఎదురు చూసారు. ఎంతకు ముహూర్తం నిర్ణయించపోవడంతో పాత భావనంలోనో దక్షిణ వైపు గోడకు పగుళ్ళు రావడం దక్షిణం, ఉత్తరం వైపు గోడపై రావిమొక్కలు మొలిచి శిధిలావస్థలో ఉండేది. వర్షాకాలం కావడంతో భవనం సురక్షితం కాదనే ఉద్దేశ్యంతో నూతన భవనంలోకి మారామని అధికారులుఅంటున్నారు. ఉన్నతధికారుల అనుమతితోనే చేశామని సబ్ ట్రేజరీ ఆఫీసర్ ప్రమీల అన్నారు. మెరుగైన సౌకర్యాలతో ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు మెరుగైన సేవలందిస్తామని వారన్నారు. నూతన భవనంలోకి ఎస్టిఓ కార్యాలయం మారడం పట్ల ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ (టాప్రా) నల్లగొండ జిల్లా అధ్యక్షుడు నూకల జగదీష్ చంద్ర, నాయకులు పి. సత్యనారాయణరావు, వాడపల్లి రమేష్, రమణారెడ్డిలు హర్షం ప్రకటించారు. కార్యాలయ ప్రవేశ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్లు మెహ్రూన్నిసా బేగం, భువనేశ్వర్, అశోక్, జూనియర్ అసిస్టెంట్ బద్రున్నిసాబేగం అభివేష్ లు పాల్గొన్నారు.

# వైకల్యాన్ని జయించి.. 'లా'లో పీహెచ్‌డీ సాధించి..

– సూర్యాపేట జిల్లా గుడుగుంట్లపాలెంలో హర్షాతిరేకాలు



పాలకవీడు, జూన్18(ప్రజా జ్యోతి ): ఆయన నడవడికలో లోపం ఉండొచ్చేమో కానీ.. నమ్మిన ఆశయంలో లేదు. శారీరక వైకల్యాన్ని, ఆర్థిక ఇబ్బందులను సవాల్‌గా స్వీకరించి, 'లా' విభాగంలో పీహెచ్‌డీ పూర్తి చేసి 'డాక్టర్'గా నిలిచారు సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం గుడుగుంట్లపాలెం బిడ్డ కొప్పుల సంజీవరెడ్డి.మధ్యతరగతి వ్యవసాయ కుటుంబానికి చెందిన కొప్పుల జయరాంరెడ్డి, వెంకట్రామ్మ దంపతుల కుమారుడైన సంజీవరెడ్డిని.. తోబుట్టువులు అక్క కళావతి, అన్నలు వెంకటరెడ్డి, సైదిరెడ్డి ఆర్థికంగా, మానసికంగా ప్రోత్సహించి ఉన్నత చదువుల వైపు నడిపించారు. సమాజంలో దివ్యాంగులు ఎదుర్కొంటున్న వివక్షకు న్యాయశాస్త్రం ద్వారానే అండగా నిలవవచ్చని భావించిన ఆయన, లా డిగ్రీ, ఎంఫిల్ పూర్తి చేసి 2018 సెప్టెంబర్ 7న పీహెచ్‌డీలో చేరారు.తెలంగాణలో దివ్యాంగుల సామాజిక, న్యాయపరమైన సమస్యలు, చట్టాల అమలు, న్యాయవ్యవస్థ పాత్రపై "లా మరియు సోషల్ జస్టిస్ ఫర్ దిశబుల్ పర్సన్ ఇన్ ఇండియా ప్రాబ్లమ్ మరియు పర్స్పెక్టివ్స్ ఇన్ ది ఇండియా ఇన్ తెలంగాణ ఏ స్టడీ అనే అంశంపై ఆయన సమర్పించిన థీసిస్ అద్భుత ప్రశంసలు పొందింది.ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ.. తన గైడ్ ప్రొఫెసర్ పంత్ నాయక్ పర్యవేక్షణలో ఈ థీసిస్ రూపుదిద్దుకుందని, తనకు అండగా నిలిచిన లా ఫ్యాకల్టీ డీన్ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్, బీఓఎస్ చైర్‌పర్సన్ రాధికా యాదవ్, ప్రొఫెసర్ విజయలక్ష్మి, నాన్–టీచింగ్ స్టాఫ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే చిన్నతనంలో ప్రాథమిక విద్య నేర్పిన గురువు మందపుడి శంకరయ్యకు నమస్సులు అర్పించారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పుడు చేరదీసి చదివించిన మేనమామ గుండ్ర రాంరెడ్డి, ప్రోత్సహించిన డాక్టర్ సోమిరెడ్డి శ్రవణ్ రెడ్డిల సహకారం మరువలేనిదని భావోద్వేగానికి లోనయ్యారు. గ్రామానికి చెందిన యువకుడు 'డాక్టరేట్' సాధించడంపై గుడుగుంట్లపాలెం గ్రామస్తులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ, సంజీవరెడ్డి నేటి సమాజానికి గొప్ప స్ఫూర్తిప్రదాత అని కొనియాడారు.

# మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పై విమర్శించడం సరికాదు

**రామన్నపేట జూన్( ప్రజా జ్యోతి)**



రామన్నపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం మాట్లాడుతూ సోమవారం రోజున మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మండలంలోని కొన్ని గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడుతున్న బాధలను చూసి రైతులకు జరుగుతున్న నష్టాలను వారి యొక్క కష్టాలను రైతులు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సార్ కు తెలియజేస్తూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ప్రభుత్వంలో మూడు నెలలు క్రితం వడ్లను మార్కెట్లోకి తెచ్చిన కొంటలేరు 40 కిలోల బస్తాకు 42 కిలోల 200 గ్రాముల వడ్లని జోకడం జరుగుతుంది గోడౌన్లో అన్లోడ్కు ఒక బస్తాకు 5 రూపాయలు రైతు దగ్గర తీసుకోవడం జరుగుతుంది వడ్లను లారీలో లోడ్ చేసిన తర్వాత మిల్లుల వద్దకు పంపగా ధాన్యం తూకం తక్కువగా ఉందని 500 బస్తాల రైతుకు 22 బస్తాల వడ్లను కట్ చేయడం జరుగుతుంది 20 రోజుల క్రితం పోయిన వడ్లకు డబ్బులు రైతుల ఖాతాలో పడట్లేదు ఎండలకు వానలకు గాలి దుమారాలకు టార్పిన్ పట్టాలు చినిగిపోవడం జరుగుతుంది ఈ విషయాలను మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తెలుపగా వారు రైతులు పడుతున్న బాధను తెలుసుకొని ప్రభుత్వాన్ని ప్రశ్నించడం జరిగింది. దీనికి రామన్నపేట కాంగ్రెస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య రాజకీయ పబ్బం గడుపుకోవడానికి ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్నాడని సోషల్ మీడియాలో ప్రచారం కోసం చేస్తున్నాడని నిన్న పత్రిక సమావేశంలో చెప్తున్నారు నిజాలు తెలుసుకొని రైతులకు జరుగుతున్న నష్టాలను వాస్తవాలను మాట్లాడితే రాజకీయ పబ్బం గడుపుకోవడం ఎలా అవుతుంది వాస్తవాలు మాట్లాడితే అసత్య ప్రచారాలు అంటారా ఇకనైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పై మాట్లాడే తప్పుడు మాటలు అసత్య ప్రచారం మానుకోవాలని తెలియజేయడం జరిగింది.

# సర్‌ను పకడ్బందీగా నిర్వహించాలి
## – ఆర్డీవో శ్రీనివాసులు



చింతలపాలెం, జూన్ 18 (ప్రజా జ్యోతి): ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని ఆర్డీవో శ్రీనివాసులు సూచించారు. చింతలపాలెం మండల కేంద్రంలో గురువారం బూత్ లెవల్ అధికారులకు (బీఎల్ఓలు) శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 25 నుంచి జూలై 24 వరకు నెల రోజుల పాటు ఇంటింటి సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీఎల్ఓలు ప్రతి ఇంటికి స్వయంగా వెళ్లి 'హౌస్ టు హౌస్' సర్వే చేపట్టి, ప్రతి ఓటరుకు ఎన్యుమరేషన్ ఫారమ్ అందజేయాలని సూచించారు. ఓటర్లు ఫారమ్‌ను పూర్తిగా నింపి తిరిగి అధికారులకు అందజేయాలని తెలిపారు. సర్వే ప్రక్రియలో సేకరించిన వివరాలను క్షేత్రస్థాయిలోనే బీఎల్ఓ యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని. ఓటు హక్కు కలిగిన ప్రతి వ్యక్తి వివరాలు నమోదు అయ్యేలా బీఎల్ఓలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బుసిరెడ్డి రామకృష్ణారెడ్డి, మాస్టర్ ట్రైనర్ ఉపేందర్, సూపర్‌వైజర్లు, బీఎల్ఓలు పాల్గొన్నారు.


# బూత్ లెవెల్ అధికారులకు శిక్షణ

భూదాన్ పోచంపల్లి, జూన్ 18 (ప్రజాజ్యోతి)

సర్ స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్–2025 కార్యక్రమం విజయవంతమైన అమలు కోసం బూత్ లెవెల్ అధికారులకు గురువారం భూదాన్ పోచంపల్లిలోని జడ్పీహెచ్చ్ బాలికల పాఠశాలలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆర్డీవో శేఖర్ రెడ్డి, తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి అధికారులకు రివిజన్–2025కు సంబంధించిన విధివిధానాలు, ఓటరు జాబితా సవరణ ప్రక్రియ, ఇంటింటి ధృవీకరణ, దరఖాస్తుల పరిశీలన, నమోదు విధానం, ఎన్నికల సంఘం మార్గదర్శకాలపై సమగ్ర అవగాహన కల్పించారు. కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహిస్తూ ప్రతి బూత్ స్థాయిలో ఖచ్చితత్వంతో విధులు నిర్వర్తించాలని సూచించారు.

ఈ శిక్షణలో బూత్ లెవెల్ అధికారులు, బి.ఎల్.ఓలు సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# చట్టానికి వ్యతిరేకంగా పోలీస్ శాఖ పనిచేస్తుంది.

**అహంకార పాలన రాష్ట్ర ముఖ్యమంత్రిది**

**మాజీ మంత్రివర్యులు జగదీశ్వర్ రెడ్డి**

**ఆలేరు జూన్ 18 ప్రజా జ్యోతి**

రాష్ట్రంలో చట్ట విరుద్ధంగా పనిచేస్తున్న శాఖ పోలీసు శాఖ అని చట్టాన్ని న్యాయాన్ని రక్షించవలసిన శాఖ పూర్తిగా కొంతమంది అధికారులు కాంగ్రెస్ కార్యకర్తలతోనే కుమ్మక్కై పోలీసు శాఖ ఏం చెప్తే అది పని చేస్తున్నారని మాజీ మంత్రివర్యులు జగదీశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం కేంద్రంలో సర్ పై బిఆర్ఎస్ పార్టీ అవగాహన సమావేశం నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గం లో అనేక గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో కుప్పలు కుప్పలుగా ఉన్నాయన్నారు. ప్రత్యేకించి భువనగిరి ఆలేరు ప్రాంతాలకు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను తీసుకువచ్చి రైతాంగాన్ని ఆదుకున్న చరిత్ర కెసిఆర్ ది అన్నారు. రైతు బంధును మార్చి రైతు భరోసా అని



చెప్పి రైతులను ముంచిన ప్రభుత్వం ఏదైనా ఉంది అంటే అది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. ఎలక్షన్లు రాగానే రైతు భరోసా సీఎం రేవంత్ రెడ్డికి గుర్తుకు వస్తుందన్నారు. రైతు భరోసా యాసంగికి వేయలేదన్నారు. మళ్లీ వానకాలం వేస్తానని అబద్ధపు మాటలు చెబుతున్నారన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే కచ్చితంగా రైతులను కూడా కొట్టి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఉద్యమిస్తామన్నారు. ఈ



కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి, గంగుల శ్రీనివాస్, కర్రి వెంకటయ్య, శ్రీకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, అనురాధ, సోలిపురం అరుణ, అనసూయ, తదితరులు పాల్గొన్నారు



# న్యాయవాదులందరికీ హెల్త్ కార్డులు అందించాలి -- ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి డిమాండ్

## జూన్ 20న ఇందిరాపార్క్ ముందు న్యాయవాదుల ధర్నా

**రామన్నపేట, జూన్ 18:( ప్రజా జ్యోతి )**



తెలంగాణ రాష్ట్రంలోని అన్ని నమోదు చేసుకున్న న్యాయవాదులకు మెడికల్ ఇన్సూరెన్స్ హెల్త్ కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేస్తూ ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) ఆధ్వర్యంలో జూన్ 20న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న ధర్నాకు సంబంధించిన కరపత్రాన్ని ఈరోజు రామన్నపేట బార్ అసోసియేషన్ హాల్‌లో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.డి. మజీద్, కార్యదర్శి యాదాసు యాదయ్య కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకటరెడ్డి మాట్లాడుతూ, 2019 తర్వాత నమోదు చేసుకున్న వేలాది మంది న్యాయవాదులు ఇప్పటికీ హెల్త్ కార్డుల ప్రయోజనాలకు దూరంగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ప్రతి న్యాయవాదికి, వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య భద్రత కల్పించే విధంగా హెల్త్ కార్డులు జారీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఆరోగ్య బీమా పరిమితిని పెంచడం, కుటుంబ సభ్యులు మరియు తల్లిదండ్రులను కూడా బీమా పరిధిలోకి తీసుకురావడం, రాష్ట్ర వ్యాప్తంగా మరిన్ని ఆసుపత్రులను ఎంపానెల్ చేయడం, అడ్వకేట్స్ వెల్ఫేర్ ట్రస్ట్‌కు అదనపు నిధులు కేటాయించడం వంటి డిమాండ్ల సాధన కోసం న్యాయవాదులంతా ఐక్యంగా జూన్ 20న జరిగే ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సంగిశెట్టి బాలరాజు ,కునూరు శ్రీనివాస్, నోముల స్వామి, జెల్లా రమేష్ గడ్డం నరసింహ ,గాలి సుదర్శన్, శంకర్, అంకం నరేష్, న్యాయవాదులు పాల్గొన్నారు.

# తీవ్రమైన పేగు చీలిక, సెప్సిస్ రోగికి అరుదైన శస్త్రచికిత్స చేసిన యశోద వైద్యులు..

**గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ ఆధ్వర్యంలో రోగికి అత్యవసర శాస్త్ర చికిత్స..**

**హిస్టో పథాలజి పరీక్షల్లో అరుదైన అమీబిక్ కొలైటిస్ సంబంధిత పేగు చీలిక లక్షణాలు..**

**డాక్టర్స్ వెంకట శ్రీపతి , గుప్త శశిధర్ రెడ్డి**

**నల్గొండ జూన్ 18,(ప్రజా జ్యోతి ):**

తీవ్రమైన పేగు చీలిక, సెప్సిస్, బహుళ అవయవ సమస్యలతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న 55 ఏళ్ల రోగి కి మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు అత్యంత క్లిష్టమైన అత్యవసర శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించి అతని ప్రాణాలను కాపాడినట్లు మలక్పేట యశోద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు వెంకట శ్రీపతి , గుప్త శశిధర్ రెడ్డి తెలిపారు. గురువారం నల్గొండ పట్టణంలోని శాలిని రెసిడెన్సులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. జిల్లా లోని చిట్యాలకు చెందిన వుయ్యాల నర్సింహ అనే రోగి గత కొన్ని రోజులుగా తీవ్రమైన కడుపు దిగువ భాగ నొప్పి,వణుకులతో కూడిన జ్వరం, ఆకలి లేకపోవడం,మల విసర్జన కాకపోవడం వంటి సమస్యలతో బాధపడుతున్నాడని ఇతర ఆసుపత్రిలో లాపరోస్కోపిక్ అప్పెండిక్స్ శస్త్రచికిత్స అనంతరం పరిస్థితి మరింత విషమించడంతో మెరుగైన చికిత్స కోసం మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించారని పేర్కొన్నారు. సమగ్ర వైద్య పరీక్షలు, స్కానింగ్, ల్యాబ్ పరిశోధనల అనంతరం రోగికి సెప్సిస్ విత్‌ఎం ఓ డి ఎస్ కల్ పర్ఫొరేషన్ (పేగు చీలిక), అప్పెండిక్యులర్ అబ్సెస్ ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారని రోగి పరిస్థితి అత్యంత ప్రమాదకరంగా ఉండటంతో వెంటనే అత్యవసర శస్త్రచికిత్స చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. అత్యంత అరుదైన అత్యాధునిక అత్యవసర శస్త్రచికిత్స కావడంతో డా. వెంకటేష్ శ్రీపతి, కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ ఆధ్వర్యంలో రోగికి ఎమర్జెన్సీ ఎక్స్‌ప్లోరేటరీ లాపరోటమీ, రైట్ హేమికోలెక్టమీ ,ఐలియోట్రాన్స్‌వర్స్ సైడ్-టు-సైడ్ అనాస్టమోసిస్‌ఈ శస్త్రచికిత్సను జనరల్ అనస్థీషియా కింద విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. రోగికి డయాబెటిస్, హైబీపీ వంటి సమస్యలు ఉండటంతో చికిత్స మరింత క్లిష్టమైందని మల్టీడిసిప్లినరీ వైద్య నిర్వహణ, నిరంతర పర్యవేక్షణతో రోగి ఆరోగ్యంగా కోలుకున్నాడు. మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న అత్యాధునిక జీర్ణాశయ శస్త్రచికిత్స నైపుణ్యం, అత్యవసర క్రిటికల్ కేర్ సేవలు, సమన్వయ వైద్య విధానానికి నిదర్శనమని వారు పేర్కొన్నారు. తెలంగాణలో అత్యాధునిక గ్యాస్ట్రోఇంటెస్టినల్ శస్త్రచికిత్సలు, ఎమర్జెన్సీ క్రిటికల్ కేర్,మినిమల్లి ఇన్వేసివ్ ప్రొసీజర్లలో యశోదా ఆసుపత్రి అగ్రగామిగా నిలుస్తోందని తెలిపారు. అత్యాధునిక మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లు, వరల్డ్ క్లాస్ ఐసీయూ సదుపాయాలు, 24 గంటల అత్యవసర వైద్య సేవలు, అనుభవజ్ఞులైన నిపుణుల బృందం సహకారంతో ప్రాణాపాయ



పరిస్థితులను కూడా వేగంగా, సమర్థవంతంగా ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఈ సమావేశంలో యశోద హాస్పిటల్ వైద్యుడు డాక్టర్ కళాధర్, ఏనుగు వాసుకిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేటు స్కూల్స్ లో అధిక ఫీజు లను నియంత్రణ చేయాలి

## విద్యా హక్కు చట్టం -2009 ని అమలు చేయాలి

## టి ఆర్ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్



సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 18(ప్రజాజ్యోతి):ప్రైవేట్ స్కూళ్లలో ఫీజులపై నియంత్రం లేదని,ఇష్ట రాజ్యాంగ ఫీజులు వసూలు చేస్తున్నారని,ఫీజులు కట్టలేక చాలామంది మధ్యతరగతి తల్లిదండ్రులు తమ పిల్లల్ని చదివించలేని పరిస్థితి ఏర్పడిందని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్ అన్నారు.గురువారం పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ సూర్యాపేటలో విద్యావ్యవస్థ పూర్తిగా వ్యాపారంగా మారిందని,చాలా పాఠశాలలో అడ్డగోలుగా ఫీజు వసూలు చేస్తున్నారని అన్నారు.కొన్ని పాఠశాలలో మధ్యతరగతి వారు తమ పిల్లలను చదివించలేని పరిస్థితి ఏర్పడిందని ఆయన చెప్పారు.జిల్లా లోని పాఠశాలలో విద్యాహక్కు చట్టం 2009 ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.విద్యాహక్కు చట్టాన్ని జిల్లాలో కచ్చితంగా అమలు చేయాలని అందుకోసం తాము పోరాటం చేస్తామని అన్నారు.పేదలకు రాజ్యాంగం కల్పించిన హక్కును జిల్లా యంత్రాంగం అమలు చేయడం లేదని ఆయన అన్నారు.ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులతో పాటు పుస్తకాలు ఇంకా యూనిఫాంలు స్టేషనరీ బలవంతంగా అంట కడుతున్నారని,వీటి కోసం పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని వీటి పై జిల్లా యంత్రాంగం ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని ఆయన అన్నారు.ప్రైవేటు స్కూల్స్ లో పేరెంట్స్ కమిటీని పొలిటికల్ కమిటీని ఏర్పాటు చేయాలని ఫీజులపై కచ్చితంగా నియంత్రణ చేయాలని అన్నారు.తెలంగాణ రాజ్యాధికార పార్టీ విద్యార్థి విభాగం ఆధర్యంలో అన్ని పాఠశాలలో తాము ఆందోళన చేస్తామని చెప్పారు.అలాగే ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన చేయాలని,మరుగుదొడ్ల సౌకర్యం లేక విద్యార్థినులు చాలా ఇబ్బందులు పడుతున్నారని,ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణం చేసి పరిశుభ్రంగా ఉంచడానికి తగిన సిబ్బంది నియమించాలని ఆయన అన్నారు.

# ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైటీపీఎస్ ఉద్యోగుల నిరసన



**మిర్యాలగూడ, జూన్ 18,( ప్రజాజ్యోతి ):**

వేల కోట్ల వ్యయంతో నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద నిర్మిస్తున్న యాదాద్రి థర్మల్ విద్యుత్ పవర్ ప్లాంట్ లో యాష్, కోల్ ( ఏహెచ్ పీ, సీ హెచ్ పీ )హ్యాండ్లింగ్ ప్లాంట్ ల నిర్వహణను ప్రభుత్వం ప్రైవేటీకరణ చేసేందుకు చర్యలు చేపట్టడంపై వైటిపిఎస్ ఎంప్లాయిస్ జేఏసీ, అన్ని వర్గాల కార్మికులు గురువారం వై టీ పిఎస్ ప్లాంట్ లో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వై టీ పీఎస్ ఎంప్లాయిస్ జేఏసీ నేతలు మాట్లాడారు. ప్రభుత్వం ప్రైవేటీ కరణ అంశాన్ని వెనక్కీ తీసుకోవాలని డిమాండ్ చేశారు.స్థానికయువతతో పాటు,నిరుద్యోగులకు ఉపాధి కల్పించే వైటీ పి ఎస్ ప్లాంటును ప్రైవేటీకరణ చేసే నిర్ణయం సరికాదన్నారు. రాష్ట్రానికి మిగులు విద్యుత్ అందించే దేశంలోనే నాల్గవ అతి పెద్ద ప్లాంటును ప్రభుత్వ ఆస్తి గానే ఉంచాలని ఉద్యోగ జేఏసీ, కార్మికకులు కోరారు. సేవ్ వైటీ పీ ఎస్,సేవ్ టీజీ జెన్ కో నినాదాలతో ప్రైవేటీకరణ ను రద్దు చేసే వరకు నిరసన కార్యక్రమాలు కొనసాగుతాయని వైటీపీఎస్ ఎంప్లాయిస్ జేఏసీ తెలిపింది. ప్లాంట్ లో 7 రోజులు నిరసన వ్యక్తం చేసేందుకు వైటిపిఎస్ ఎంప్లాయిస్ జేఏసీ కార్యాచరణ ప్రకటించింది. టీ విరామ సమయంలో స్టేజ్ 2 సీఈ జంక్షన్ , స్టేజ్ 1 సీఈ జంక్షన్ నుంచి పైలాన్ వరకు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ర్యాలీ చేపట్టనున్నట్లు ఉద్యోగులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు సంఘాల జేఏసీ నేతలు, కార్మికులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# 20 ఏళ్ల సమస్యలకు పరిష్కారం దిశగా అడుగులు

**భూదాన్ పోచంపల్లి, జూన్ 18 (ప్రజాజ్యోతి)**

పట్టణ కేంద్రంలోని శ్రీ బసవలింగేశ్వర స్వామి కాలనీ అధ్యక్షుడు కొమ్ము లక్ష్మణ్ ఆధ్వర్యంలో గురువారం కాలనీలోని మౌలిక సదుపాయాల సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గత 15--20 ఏళ్లుగా ఇంటి నంబర్లు, తాగునీటి నల్లా కనెక్షన్లు, విద్యుత్, డ్రైనేజీ, రోడ్లు వంటి కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం కాలనీవాసులు భూదాన్ పోచంపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ తడక వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. సమస్యలను దశలవారీగా పరిష్కరించి వెంటనే కార్యాచరణ ప్రారంభించాలని చైర్‌పర్సన్ అధికారులను ఆదేశించగా, కమిషనర్ సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్, కమిషనర్, ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, మున్సిపల్ సిబ్బంది, పత్రికా విలేకరులకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రైవేట్ స్కూల్ బస్ బైకు డీ... ఒకరు మృతి, మరొకరికి గాయాలు

**హాలియా,జూన్18(ప్రజా జ్యోతి)**



ప్రైవేట్ స్కూల్ బస్ బైకు ను ఢీకొట్టడంతో ఒకరు మృతి చెందగా మరొకరు గాయపడ్డారు.ఈ సంఘటన హాలియా మున్సిపాలిటీలో బుధవారం చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అనుముల మండలం మదారి గూడెం గ్రామానికి చెందిన షేక్ నన్నే జానీ ( 67) అదే గ్రామానికి చెందిన ఎడవెల్లి ఏసోబుతో కలిసి ఇద్దరు స్వంత పనుల నిమిత్తం హాలియా కు వచ్చి పనులు ముగించుకొని తిరిగి వెళుతుండగా హాలియా - మిర్యాలగూడ జాతీయ రహదారిపై వెనుకనుంచి అతివేగంగా వచ్చిన ప్రైవేట్ స్కూల్ బస్సు వీరి బైక్ ను బలంగా ఢీకొట్టడంతో కింద పడి తీవ్రంగా గాయపడడంతో మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం నన్నే జానీ ఆస్పత్రిలోనే మృతి చెందాడు.మరో వ్యక్తి ఎడవెల్లి ఏసోబు ఆస్పత్రిలోనే చికిత్స పొందుతున్నారు.మృతుడి కుమారుడు షేక్ ఉమర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బస్ డ్రైవర్ షేక్ మక్సూద్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ సాయి ప్రశాంత్ తెలిపారు.ప్రమాదానికి గల కారణాలపై విచారణ జరుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# ఖాళీ బోరింగ్ లో కొత్త మోటరు ఏర్పాటు

**ఆలేరు మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్**

**ఆలేరు జూన్ 18 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రంలో ప్రైమరీ స్కూల్ వద్ద బీసీ కాలనీ ప్రజలు నీటి సమస్య ఉన్నదని ఆలేరు మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్ కు సమాచారం ఇవ్వడంతో గురువారం కాళీ బోరింగ్ లో కొత్త మోటరు ఏర్పాటు చేయించి నీటి సమస్య రాకుండా వెంటనే వారు పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది సిద్దేశ్వర్, సురేందర్, పట్టణ నాయకులు సిద్దులు వీర సాగర్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు



# శ్మశాన వాటికలో అండర్ డ్రైనేజీ నిర్మాణానికి సర్పంచ్ శంకుస్థాపన

**భూదాన్ పోచంపల్లి, జూన్ 18 (ప్రజాజ్యోతి)**

మండలంలోని ఇంద్రియాల గ్రామంలో శ్మశాన వాటిక వద్ద గ్రామ పంచాయతీ 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టనున్న అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ దిరావత్ వెంకటేష్ గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు గ్రామ పంచాయతీ కట్టుబడి ఉందని ఆయన తెలిపారు.



ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రేవల్లి అశోక్, మాజీ ఎంపీటీసీలు ఏదునోజు రాజనారాయణ, మొగిలిపాక సంతోష్, వార్డు సభ్యులు మొగిలిపాక గోపాల్, కుమ్మరి బుచ్చిబాబు, మొగిలిపాక అనిత-సుధాకర్, గ్రామ పెద్దలు పెద్దిరెడ్డి యాదగిరి, గారిసె జంగయ్య, పబ్బు యాదయ్య, ఎర్ర చిన్న శంకరయ్య, రేవల్లి యాదగిరి, మొగిలిపాక యాదగిరి, మొగిలిపాక ముత్యాలు, దిరావత్ మహేందర్, బోయిని పరమేష్, పోవనవు నర్సింహా, జింక అశోక్, రేవల్లి ప్రభాకర్, శెట్టి సురేష్, రేవల్లి రమేష్, బోయిని శంకరయ్య, రేవల్లి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# 50 కిలోల బియ్యం అందజేత



**ఆలేరు జూన్ 18 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామంలో ఇటీవల చనిపోయిన అంగడి ఎల్లయ్య కుటుంబాన్ని గురువారం టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు గాజుల అంజయ్య, గ్రామ సర్పంచ్ సుధారాణి శ్రీపాల్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ లావణ్య వెంకటేష్, మాజీ సర్పంచ్ శంకరయ్య, ఉప సర్పంచ్ గాజుల దశరథ, నాయకులు లక్ష్మయ్య, కరుణాకర్ నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# మెడలో నుంచి పుస్తెలతాడు అపహరణ

**డి.ఎస్.పి శ్రీనివాస్ నాయుడు, సిఐ యాలాద్రి**

**ఆలేరు జూన్ 18 ప్రజా జ్యోతి**

వాకిలి ఊడుస్తున్న జయమ్మ మెడలో నుంచి గుర్తు తెలియని దుండగుడు పుస్తెలతాడు ఎత్తుకెళ్లిన సంఘటన గురువారం జరిగింది. డీఎస్పీ శ్రీనివాస్ నాయుడు సిఐ యాలాద్రి తెలిపిన వివరాల ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో గ్రామపంచాయతీ దగ్గర కోటగిరి రాములు గౌడ్ కూతురు అత్తగారు అయినటువంటి అంబాల జయమ్మ మూటకొండూరు మండలం మాటూరు గ్రామానికి చెందిన అంబాల జయమ్మ అమ్మ ఆరోగ్యం బాగాలేక పోవడం నేపథ్యంలో అక్కడే వారి అమ్మను ఆరు నెలల నుండి చూసుకుంటూ ఉన్నది గురువారం ఉదయం ఐదు గంటలకు లేచి ట్యాంకు దగ్గర మంచినీళ్లు పడదామని ఇంటి వెనకాలకు డోర్ తీసి వెళ్ళింది లైట్ వేద్దామనుకుంటే అక్కడ బల్బు ముందే దొంగ తీసేసాడు. చీకట్లోనే నీళ్లు పడదామని ఆమె రాగానే మెడలపై పుస్తెలతాడును గొంతు పిసికి ఎత్తుకెళ్లాడు. విషయం గమనించిన స్థానికులు



వెంబడించారు కానీ అప్పటికే అతను మాటూరు వైపు వెళ్ళాడని స్థానికులు చెబుతున్నారన్నారు. తొందర్లోనే దొంగని పట్టుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని గ్రామస్తులను కోరారు. ముఖ్యంగా యువత గ్రామంలో దొంగలను పట్టుకోవడానికి భాగస్వామ్యంలో కావాలన్నారు. వారి వెంబడి సీఐ మాదాస్ శంకర్ గౌడ్, కానిస్టేబుల్స్ అశోక్ ,నవీన్, తదితరులు పాల్గొన్నారు



# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ కమిషన్ చైర్మన్

**భూదాన్ పోచంపల్లి, జూన్ 18 (ప్రజాజ్యోతి)**

మండలంలోని దంతూర్ గ్రామానికి చెందిన జిల్లా యాదవ మహాసభ యువజన విభాగం ఉపాధ్యక్షుడు మాకోలు శ్రీనివాస్ యాదవ్ తండ్రి మాకోలు మల్లయ్య అలియాస్ (పాల మల్లయ్య) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన నేపథ్యంలో, మాజీ రాష్ట్ర గొర్రెల, మేకల అభివృద్ధి కమిషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ గురువారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కంబాలపల్లి సత్తయ్య యాదవ్, మాజీ ఉపసర్పంచ్ కంబాలపల్లి వెంకటేష్ యాదవ్, మాకోలు లింగస్వామి యాదవ్, నరసింహ యాదవ్,



ఎల్లేష్ యాదవ్, శేఖర్ యాదవ్, శివ యాదవ్, శ్రీశైలం యాదవ్, సిద్ధగోని లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ పత్తి విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు: ఎస్సై నాగరాజు

**నూతనకల్.. జూన్ 18 (ప్రజాజ్యోతి):**

ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా నకిలీ పత్తి విత్తనాలను తరలిస్తున్న వ్యక్తిని పట్టుకొని కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై నాగరాజు తెలిపారు.. గురువారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ.. నమ్మదగిన సమాచారం మేరకు పోలీస్ వ్యవసాయ శాఖ అధికారుల సమక్షంలో మండల పరిధిలో పెద్ద నేమిలా ఎక్స్ రోడ్ వద్ద వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా గుండె పొడి గ్రామం మరిపెడ మండలం మహబూబాబాద్ జిల్లా నివాసైన బోడపట్ల యాకస్వామి అనే వ్యక్తి అనుమానాస్పదంగా తరలిస్తున్న పత్తి విత్తనాలతో పట్టుకొని అతని వద్ద నుండి అరుణోదయ లేబుల్ గలిగిన 65 ప్యాకెట్లు పత్తి విత్తనాలు స్వాధీనం చేసుకొని విత్తనాల విక్రయానికి వినియోగించిన




ఒక మొబైల్ ఫోన్ మోటార్ సైకిల్ టాటా ఏసీ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు వారు తెలిపారు.. స్వాధీనం చేసుకున్న విత్తనాలను పరీక్షలు నిమిత్తం సంబంధిత అధికారులకు అప్పగించి కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.. ఈ కేసుకు సంబంధం ఉన్న నందిగామ కి చెందిన రాంబాబు అనే ఇతర వ్యక్తులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.. ఈ కేసునందు పనిచేసిన ఎస్సై నీ సిబ్బందిని సూర్యాపేట ఎస్పీ నరసింహం డిఎస్పి ప్రసన్నకుమార్ అభినందించారు.. ఎవరైనా నకిలీ విత్తనాలు తరలిస్తే వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్సై నాగరాజు హెచ్చరించారు..

# సాయి మందిరంలో విశేష పూజలు, అన్నదానం



**కోదాడ టౌన్, జూన్ 18 (ప్రజా జ్యోతి):**

కోదాడ మండలంలోని నల్లబండగూడెం గ్రామం రామాపురం క్రాస్ రోడ్డులో ఉన్న షిరిడీ సాయి బాబా మందిరంలో గురువారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై షిర్డీ సాయిబాబాకు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నల్లపాటి నర్సింహారావు, అర్చకుడు సాయి శర్మ, సైదులు, సూర్యనారాయణ, సత్యనారాయణ, భక్తులు పాల్గొన్నారు.



# ప్రశ్నిస్తే అరెస్టులా...

**నూతనకల్... జూన్ 18 (ప్రజా జ్యోతి):**

ఉద్యమ స్ఫూర్తితో ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటామని ఎర్రపహాడ్ నూతనకల్ సర్పంచులు గాడుదుల లింగరాజు, మహేశ్వరం మల్లికార్జున్ అన్నారు.. గురువారం ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలని ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ వి విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సీఎం క్యాంప్ ముట్టడి కార్యక్రమం ఉండడంతో ముందస్తుగానే బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసినట్లు వారు తెలిపారు.. ప్రశ్నించిన నిలదీసిన వారిపై అక్రమంగా కేసులు పెట్టడం దురదృష్టకరం రేవంత్ రెడ్డి గుర్తుంచుకో కేసులకు అరెస్టులకు భయపడే ప్రసక్తే లేదని వారు తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఉప్పుల వీర్ యాదవ్, సురేందర్, బత్తిని లింగయ్య, బండి అనిల్, సమ్మటి మల్లేష్, మోరగుండ్ల సైదులు, సత్తిరెడ్డి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు..



# పేద విద్యార్థులకు గుడ్ న్యూస్ ఫౌండేషన్ చేయూత



**గరిడేపల్లి,జూన్ 18(ప్రజా జ్యోతి):**

గుడ్ న్యూస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోనీ కట్టవారిగూడెం గ్రామ 7, 8 వార్డుల పరిధిలో నివసిస్తున్న పేద విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, పెన్నులు,పెన్సిల్లు,నోట్ పుస్తకాలు, వాటర్ బాటిళ్లను ఉచితంగా పంపిణీ చేశారు.ఫౌండేషన్ చైర్మన్ ఊటుకూరి నాగరాజు ఆధ్వర్యం లో సుమారు 35 మంది విద్యార్థులకు విద్యా సామగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ, విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.ఫౌండేషన్ గతంలో కూడా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిందని తెలిపారు. ఫౌండేషన్ సేవలను గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు అభినందించారు.విద్యార్థుల రవాణా సమస్యపై స్పందించిన సర్పంచ్,స్కూల్‌కు వెళ్లేందుకు ఆటో సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కీతా వెంకటేశ్వర్లు,వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# విద్యార్థి-నిరుద్యోగ సమస్యలపై పోరాటం ఆగదు: బీఆర్ఎస్వీ

**గరిడేపల్లి,జూన్ 18(ప్రజా జ్యోతి):**

ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయం ముట్టడికి బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు గరిడేపల్లి మండలానికి చెందిన బీఆర్ఎస్వీ నాయకులు,కార్యకర్తలను పోలీసులు గురువారం ముందస్తుగా నిర్బంధించారు.

ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యల పరిష్కారంలో విఫలమైందని విమర్శించారు.ప్రజాస్వామ్య బద్ధంగా తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తే ముందస్తు నిర్బంధాల కు పాల్పడడం దురదృష్టకరమ న్నారు.విద్యార్థులు,నిరుద్యోగ యువత హక్కుల సాధన కోసం బీఆర్ఎస్వీ పోరాటం కొనసాగు తుందని




స్పష్టం చేశారు.ఈ అరెస్ట్ లో పెండెం వెంకట రాములు, పెండెం సుందరయ్య,అమర్‌గాని వెంకన్న,మచ్చ వేణు,పగిళ్ల నాగరాజు,పగిళ్ల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై బస్సా... బురదలో పడవా....!

## గుంతల్లోనే నడుస్తున్న ఆర్టీసీ బస్సులు....

## డ్రైవర్లకు తప్పని తిప్పలు...

## అధికారులకు కనిపించని దుస్థితి....

## అధ్వాన రహదారిపై నరకయాతన అనుభవిస్తున్న ప్రజలు...





**మోతె, జూన్ 18 (ప్రజా జ్యోతి):**

మోతె మండల కేంద్రానికి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న చెన్నకేశవపురనికి వెళ్లే రహదారి పరిస్థితి ప్రజలకు శాపంగా మారిందని ప్రజలు చర్చించుకుంటున్నారు .ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు పూర్తిగా దెబ్బతిని గుంతల మయంగా మారడంతో వర్షపు నీరు నిలిచి చెరువును తలపిస్తు రోజు రోజుకు రోడ్లు గుంతలమయమై బురదతో నిండిపోవడంతో నిత్యం వాహనదారులు, బస్సు డ్రైవర్లు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొంది.అధికారులు మాత్రం కనీసం అటువైపు కన్నెత్తి చూడడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహదారి మధ్యలో భారీ గుంతలు, బురద నీరు పేరుకుపోవడంతో ఆర్టీసీ బస్సులు సైతం ప్రమాదకర పరిస్థితుల్లో ప్రయాణిస్తున్నాయి. విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, అత్యవసర సేవల కోసం వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎప్పుడు ఏ వాహనం గుంతలో ఇరుక్కుంటుందో, ఎప్పుడు ప్రమాదం జరుగుతుందో అన్న భయంతో ప్రయాణం కొనసాగించాలని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో మరిన్ని ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారికి తక్షణమే మరమతులు చేపట్టి ప్రజల కష్టాలను తొలగించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# పాఠశాల వాహనాలపై ఆర్టిఏ ప్రత్యేక తనిఖీలు

## విద్యార్థుల భద్రత విషయంలో

## రాజీ పడే ప్రసక్తే లేదు

## రవాణా శాఖ అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కుమార్ స్వామి.

నాగార్జునసాగర్ జూన్ 18 ప్రజా జ్యోతి

విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని హాలియా మున్సిపాలిటీ పట్టణ పరిధిలో గురువారం ఉదయం పాఠశాల వాహనాలపై రవాణా శాఖ అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కుమార్ స్వామి ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో విద్యాసంస్థల బస్సులు ఆటోలను,ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా కుమార్ స్వామి,మాట్లాడుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడే విధంగా




సామర్థ్యానికి మించి విద్యార్థులను ఎక్కించే ఆటోలు, నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాల వాహనాలపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు.ముఖ్యంగా 60 ఏళ్లు దాటిన డ్రైవర్లతో పాఠశాల బస్సులు నడపడం,ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు లేకపోవడం,ఇన్సూరెన్స్,ఫిట్‌నెస్ వంటి భద్రతా ప్రమాణాలను విస్మరించడం తీవ్రమైన ఉల్లంఘనలని పేర్కొన్నారు. ఫిట్‌నెస్ లేని వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని,విద్యార్థుల భద్రత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన స్పష్టంచేశారు, విద్యాసంస్థలకు చెందిన బస్సులు పరిశీలించగా నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలపై కేసులు నమోదు చేశారని తెలిపారు.
ఇటువంటి ప్రత్యేక తనిఖీలు జిల్లాలో నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

# సందీప్ కుటుంబానికి అండగా ఉంటా !

## - అంతిమయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే సామెల్

మోత్కూరు, జూన్ 18 (ప్రజా జ్యోతి ):

ఈ నెల 17న వెలిమినేడు రోడ్డు ప్రమాదంలో ఆకాల మృతి చెందిన మండలంలోని దత్తప్పగూడెం గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి ఏలుగు పార్వతమ్మ యాదయ్య ఏకైక కుమారుడు సందీప్ ఆకాల మృతి చెందారు. ఆయన ఆకాల మృతి పట్ల తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ సంతాపం వ్యక్తం చేశారు. గురువారం ఆయన మృత దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, అధైర్య పడవద్దని , తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అనంతరం సందీప్ అంతిమ యాత్రలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గుండు యాదగిరి, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# గుడిసెల వివరాల సేకరణ వేగవంతం చేయాలి - పీడీ సిద్ధార్థ



**మునగాల, జూన్ 18 (ప్రజా జ్యోతి):**

మునగాల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల పథకంపై ప్రభుత్వ ఆదేశాలు, మార్గదర్శకాల మేరకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ సిద్ధార్థ హాజరై పథకానికి సంబంధించిన వివరాలను వివరించి, అధికారులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.మండలంలో గుడిసెల వివరాలను సమగ్రంగా సేకరించి, అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్ల సర్వే నిర్వహించేందుకు గెజిటెడ్ అధికారులను నియమించినట్లు తెలిపారు.సర్వేలో భాగంగా వెటర్నరీ వైద్యులు మమత, భాస్కర్, హరిత, డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ, వ్యవసాయ అధికారి బుంగరాజు, అసిస్టెంట్ ఇంజనీర్ జి. రుతిక్, వినయ్, సీహెచ్ వినోద్ తదితర గెజిటెడ్ అధికారులను గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల వివరాలను యాప్ ద్వారా నమోదు చేసి అప్‌లోడ్ చేయడానికి నియమించినట్లు పీడీ సిద్ధార్థ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమేష్ దీన్ దయాల్, మండల పంచాయతీ అధికారి నరేష్, హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ నాగరత్నమ్మ, కోదాడ హౌసింగ్ ఏఈ మూర్తి, అసిస్టెంట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ శైలజ, ఏపీఎం కర్ణాకర్, పంచాయతీ కార్యదర్శులు, విలేజ్ బుక్ కీపర్లు మరియు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# అదృశ్యమైన నా భర్త ఆచూకీని గుర్తించండి

**మర్రిగూడ పోలీస్‌స్టేషన్‌లో ఓ మహిళ ఫిర్యాదు**

**నెల రోజులు గడుస్తున్నా లభించని ఆచూకీ**

మర్రిగూడ, జూన్ 18 (ప్రజాజ్యోతి):అదృశ్యమైన తన భర్త ఆచూకీ గుర్తించాలంటూ ఓ మహిళ గత నెలరోజుల క్రితం ఫిర్యాదు చేసినప్పటికీ, మర్రిగూడ పోలీసుల నుండి ఎలాంటి సమాధానం రాకపోవడంతో గత 36 రోజులుగా ఆ భాగ్యురాలు తన ఆవేదనను వ్యక్తపరిచింది.ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మర్రిగూడ పోలీసులకు పడకంటి శివలీల ఇచ్చిన ఫిర్యాదు వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం, సరికొండ గ్రామానికి చెందిన పడకంటి మహేష్ గౌడ్ (28), నల్గొండ జిల్లా మర్రిగూడ మండల పరిధిలోని వట్టిపల్లి గ్రామానికి తన మామగారైన పందుల యాదయ్య ఇంటికి అనారోగ్య రీత్యా తన భార్య పడకంటి శివలీలతో కలిసి గత నెలలో వచ్చారు.

బైక్, మొబైల్ వదిలేసి వెళ్ళినట్లు గుర్తింపు

తన భర్త మహేష్ గత నెల 12వ తేదీన ఏపీ 29 బికే 2784 బైక్ పై పని మీద బయటకు వెళ్ళాడని, అదే సమయంలో ఆయన వద్ద ఉన్న మొబైల్ ఫోన్ కూడా ఇంట్లోనే వదిలేసి వెళ్లాడని భార్య తెలిపారు.ఆ తర్వాత చౌరస్తాలో బైకును కూడా వదిలేసి వెళ్లినట్లు ఫిర్యాదు చేసిన అనంతరం బట్టబయలైంది. ఆ తర్వాత తన భర్త ఇంటికి రాకపోవడం వల్ల అనుమానంతో మరుసటి రోజైన మే 13, 2026న మర్రిగూడ పోలీస్ స్టేషన్‌లో "తన భర్త ఆచూకీ తెలియజేయండి" అని ఆవేదనతో ఫిర్యాదు చేసినట్లు ఆమె పేర్కొన్నారు.

భర్త కోసం భార్య ఎదురుచూపు!

గత 36 రోజులుగా ఎలాంటి సమాచారం తెలియకపోవడంతో ఆచూకీ కోసం మర్రిగూడ పోలీసులను ఆశ్రయించి నెల రోజులైన అభాగ్యురాలి దీనగాథ ఇది.

# కంప సాగర్ కృషి విజ్ఞాన కేంద్రంలో రైతులకు సేంద్రియ ఎరువులపై అవగాహన కార్యక్రమం.





**త్రిపురారం జూన్ 18( ప్రజా జ్యోతి )**

మండల కేంద్రంలోని కంపా సాగర్ కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రధాన మంత్రి గౌ. శ్రీ నరేంద్రమోడీ గారి ఆదేశాల మేరకు ఖేతి బచావ్ కార్యక్రమంలో భాగంగా రైతులకు సేంద్రియ వ్యవసాయం మీద అవగాహన కార్యక్రమం జరిగింది. దీనిలో భాగంగా రైతులకు పెట్టుబడి అవసరం లేకుండా సేంద్రియ ఎరువులు తయారుచేసుకుని వాడటం వల్ల కలిగే ప్రయోజనాలను కృషి విజ్ఞానకేంద్రం శాస్త్రవేత్తలు రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బస్వపురం లక్ష్మీనారాయణ గారు పాల్గొన్నారు .ఇంకా ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞానకేంద్రం సీనియర్ సయింటిస్ట్ డా. అనిల్ కుమార్ గారు మరియు సయింటిస్ట్ లు రాములమ్మ గారు హిమబిందు గారు బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ నాయకులు శ్రీ గోలి మధుసూదన్ రెడ్డి గారు నాగార్జున సాగర్ అసెంబ్లీ ఇంచార్జ్ శ్రీమతి కంకణాల నివేదిత రెడ్డి గారు , హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఇంచార్జి వీరెల్లి చంద్రశేఖర్ గారు. బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు కంకణాల శ్రీధర్ రెడ్డి గారు కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవర శ్రీనివాస్ గారు కార్యదర్శి చంద్రశేఖర్ గారు రాష్ట్ర కోశాధికారి కన్మంతా రెడ్డి అశోక్ రెడ్డి.ఆదర్శ రైతు భవనం జ్యోతికా రెడ్డి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకట్ రెడ్డి బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతేపాక లింగస్వామి
కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గుండా నవీన్ రెడ్డి.. త్రిపురారం మండల బీజేపీ అధ్యక్షులు రేమిడాల రమేష్ పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే పాలకమండలి లక్ష్యం..

## - 3 నెలల్లో అమృత్ స్కీం పనులు పూర్తి తాగునీటి సమస్యకు పరిష్కారం

## - ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి




**హాలియా,జూన్18(ప్రజా జ్యోతి)**

హాలియా మున్సిపాలిటీ పరిధిలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలకమండలి ముందుకు సాగుతోందని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి స్పష్టం చేశారు.గురువారం హాలియా మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ చింతల చంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన మున్సిపల్ సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.మూడు నెలల్లో అమృత్ స్కీం పనులు పూర్తి చేసి తాగునీటి సమస్యను శాశ్వతంగా తొలగిస్తామని హామీ ఇచ్చారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిన సోలార్ పనులు కూడా వేగంగా జరుగుతున్నాయని వివరించారు. రాబోయే వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని మున్సిపాలిటీ యంత్రాంగం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని వివిధ వార్డుల్లో అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆయన పేర్కొన్నారు.చైర్మన్ చంద్రారెడ్డి మాట్లాడుతూ పట్టణంలో ప్రజలకు తాగునీరు నిరంతరాయంగా అందించేందుకు బోర్ల మరమ్మత్తులు నిర్వహణ పనులను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. అమృత్ స్కీం కింద చేపట్టిన వాటర్ ట్యాంకులు,పైప్ లైన్ పనులను పూర్తి చేసి మూడు నెలల్లో పట్టణ ప్రజల తాగునీటి సమస్యను శాశ్వతంగా తొలగిస్తామని హామీ ఇచ్చారు. సమావేశం అనంతరం ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి వన మహోత్సవం సందర్భంగా మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మొక్కను నాటి నీరు పోశారు.ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి సంరక్షించాలని సూచించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కే.రవీందర్ రెడ్డి,వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్, కౌన్సిలర్ లు నకిరేకంటి అన్నపూర్ణ, కుందూరు వెంకట్ రెడ్డి,కడమంచి ప్రమీల,చిట్టిప్రోలు శ్రీదేవి, బొంగరాల యేసు రాజు, మహమ్మద్ గౌహర్ జబీన్, చెరుపల్లి ముత్యాలు,పిల్లి చంద్రకళ,కో ఆప్షన్ సభ్యులు కొమ్మనబోయిన జయమ్మ,చెన్ను రాజేశ్వరి,వర్కాల శేఖర్ రెడ్డి, మహమ్మద్ రషీద్,విద్యుత్ శాఖ ఏఈ,హౌసింగ్ ఏఈ,మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

